మద్రాస్ - హైద్రాబాద్‌ల మధ్య
ఆర్. టి. సి. బస్సు సర్వీసు
హైద్రాబాద్, జూన్ 25
విజయవాడ-మద్రాసుల మధ్య బస్సుసర్వీసును ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ప్రతిపాదన ప్రస్తుతం భారత ప్రభుత్వ ఆమోదానికై పంపబడినది. ఈ సర్వీసు ఏర్పాటుకు మద్రాసు-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు అంగీకరించాయి. హైద్రాబాదునుండి విజయవాడకు ఇప్పుడు డైరెక్టు బస్సు సర్వీసు ఉన్నసంగతి పత్రికా పాఠకులకు విదితమే. దీనికే విజయవాడనుండి మద్రాసుకు సర్వీసు కలుపబడిన, మద్రాసు-హైద్రాబాదుల మధ్య డైరెక్టు బస్సుసర్వీసు ఏర్పాటుచేసినటుగాంది.

స్థాపితము 1926 రిజిష్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

గొప్ప వేలం అమ్మకం
ఉస్మాన్‌గంజ్ మరియు సీనా హోటల్ సమీపమున ఘాసిగంజ్ సందులో పెద్ద ఇల్లు నెం. 5-3-964, ఎక్సెల్సియర్ హైస్కూల్ సరసమైన పూర్వపు కిరాయపైన గలది. వేలం ప్లాన్ ప్రకారం 2 భాగములుగా విభజించబడి నల్లా, లైట్, ఫ్లష్ సౌకర్యములు గలిగియున్న దానిని 30-6-1963 ఆదివారం ఉ॥ 10 గం. తుదివేలంలో విడివిడిగా అమ్మబడును. పై ఇల్లు శ్రీమతి జమ్నాబాయ్ తదితరులకు రు. 16,000/-కు నిర్బంధ అమ్మకపు దస్తావేజులపైన గలదు. అట్టిది రిజిష్టర్ ఆఫీసులోపు విడిపించబడును.
కపూర్ అండ్ కంపెనీ ఆక్షనీర్స్ హరిబౌలి: 23-2-540

162284

సంపుటి 16 సంచిక 169 * హైద్రాబాదు 26—6—1963 బుధవారము * 6 పేజీలు 7 నయాపైసలు

చైనాచర్య తీవ్రమైనదిగ భారత ప్రభుత్వ భావన

సముచితమైన చర్యలు తీసుకునేందుకు యోచన

జూనియరు సర్టిఫయిడ్ స్కూలు [హైద్రాబాదు]లో విద్యార్థులకు సమాచార న్యాయశాఖల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, బహుమతుల పంచిపెట్టారు. వీనిని శ్రీ ఛాకర్సీ లాల్‌జి కపాడియా ఈ పాఠశాలకు బహూకరించారు.

అన్ని జిల్లా కేంద్రాలకు బస్సు సౌకర్యం

కార్పొరేషన్ ప్రారంభించనున్న క్రొత్త సర్వీసుల గూర్చి చైర్‌మెన్ వివరణ

హైద్రాబాదు, జూన్ 25

రాష్ట్ర రాజధాని అగు హైద్రాబాదు నుండి అన్ని జిల్లా కేంద్రాలకు నేరుగా బస్సు సర్వీసుల ఏర్పాటు చేయడమే రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ లక్ష్యమని చైర్‌మెన్ వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారీ నేడు తెలిపారు.

విజయవాడ, తిరుపతి మరియు నర్సాపూర్-హైద్రాబాదుల మధ్య రెండు క్రొత్త సర్వీసుల ఆర్. టి. సి. ఏర్పాటు చేయబోతున్న దన్నారు వీరు.

జులై మొదటి తేదీ నుండి హైద్రాబాదు నగరంలోని వ్యాపార కేంద్రాలగు సుల్తాన్‌బజారు, ఆబిడ్ రోడ్, నాంపల్లి, అసెంబ్లీల కలిపి ఒక క్రొత్త సర్వీసు ప్రవేశపెట్టబడుతుంది.

ఆర్. టి. సి. సర్వీసుల గూర్చి పార్లమెంటు సభ్యులు ప్రస్తావిస్తూ ఆంధ్రప్రాంతములో రోడ్లు సరిగా లేకపోవడము, శిక్షణ పొందిన సిబ్బంది కొరత, స్పేరు పార్టుల కొరత, బస్సులు మార్గ మధ్యములో చెడిపోవడంలాంటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని కొన్ని ప్రత్యేకమైన విడిభాగాలు కార్పొరేషన్‌కు అవసరమై ఉన్నాయని అని లభించిన వెంటనే నలుబది బస్సుల వాడకంలో పెట్టవచ్చునన్నారు వైస్ అడ్మిరల్ కటారి.

శిక్షణలగు సిబ్బంది కొరత నివారణకు విజయవాడలో కార్పొరేషన్ ఒక ట్రైనింగ్ స్కూలును ఏర్పాటు చేసి దీనిలో మెకానిక్‌లు, ఎలక్ట్రీషియన్‌లకు శిక్షణ ఇస్తున్నదని ఇదే స్కూలులో డిపో క్లర్కులు మరియు సూపర్‌వైజర్లకు గూడా శిక్షణ ఇవ్వ ఉద్దేశింపబడుతున్న దన్నారు వీరు.

బస్సులలో ప్రయాణీకుల రద్దీ తగ్గింపు గూర్చి తగినన్ని శకటాలు కార్పొరేషన్‌కులేవని, ఈ సంవత్సరము 400 మోటారు శకటాలకు ఆర్డరు ఇవ్వగా 250 లభిస్తున్నాయని శ్రీ కటారి తెలిపారు.

హైద్రాబాదు నగరంలో మరో మూడు డిపాలు జనత్‌నగర్, కాచిగూడా, నాంపల్లిలలో తెరవడానికి కార్పొరేషన్ ఉద్దేశిస్తున్నది. ముఖ్యమైన కేంద్రాలలో అడ్వాన్స్ బుకింగ్ ఏర్పాట్లు గూడా చేస్తుంది. సికిందరాబాదు రైల్వే స్టేషన్‌లో బస్సు ప్రయాణీకులకై ఆర్. టి సి. పెద్ద పట్టరును నిర్మిస్తుంది.

నగరంలో బస్సులందు ప్రయాణీకుల రద్దీని తగ్గించడానికి పాఠశాలల సమయాన్ని కొంత మార్చమని రాష్ట్ర విద్యాశాఖ అధికారులకోరినా ఇంకా వారి నుండి తగు సమాధానం లభించ లేదని శ్రీ కటారి తెలిపారు.

పహల్గాంలో శ్రీ నెహ్రూ విశ్రాంతి

శ్రీనగర్, జూన్ 25

ప్రధాని శ్రీ నెహ్రూ పహల్గాం వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.

నిన్న ఆయన కేంద్ర జలవిద్యుత్ కమిషన్ చేపట్టినబహుళార్థసాధకపథకం గల విడ్డర్ లోయ ప్రాంతాన్ని సందర్శించారు.

ఆయనవెంట కాశ్మీర్ సదర్ రీజియాసత్ కరణ్‌సింగ్ కూడా ఉన్నారు. శ్రీ నెహ్రూ విడ్డర్ లోయలో ఒక గంట సేపు గడిపారు.

శ్రీ నెహ్రూ వెంట శ్రీమతి ఇందిరాగాంధీకూడా ఉన్నారు.

న్యూఢిల్లీ, జూన్ 25

కరాకోరం కనుమకు వెళ్లే మార్గములో డౌలత్‌బేగ్ ఓల్డి సమీపమందు చైనా ఒక సైనిక స్థావరాన్ని ఏర్పరచి లఢక్‌లోని భారత భూభాగంపై సరికొత్త ఉల్లంఘనను జరుపడాన్ని భారత ప్రభుత్వము తీవ్రమైన చర్యగా భావిస్తున్నది.

కాశ్మీరులో విశ్రాంతి తీసుకుంటున్న ప్రధాని నెహ్రూకు ఎప్పటికప్పుడు సరిహద్దుపరిణామాలు తెలుపబడుతున్నవి. భారతప్రభుత్వము ఈ సందర్భంగా తీసుకొనవలసిన సముచితమైన వివిధ చర్యలగూర్చి ఆలోచిస్తున్నది. ఈనెల 17వ తేదీన చైనా ప్రభుత్వానికి పంపిన తీవ్రమైన ఆక్షేపణ లేఖకు ఎట్టి సమాధానం పెకింగ్ నుండి లభిస్తుందోనని నిరీక్షించడమవుతున్నది.

కొలంబో సమావేశరాజ్యాల ప్రతిపాదనలకు భిన్నముగా భారత ప్రభుత్వము ఏదీ చేయదలతకున్నా ఈ ఆరు రాజ్యాలకు అచ్చటి దౌత్యప్రతినిధుల ద్వారా భారతప్రభుత్వం ఏర్పడుతున్న పరిణామాల ఎప్పటికప్పుడు తెలుపుతూనే ఉన్నది. ఐతే ప్రస్తుతం ఈ సందర్భంలో భారతప్రభుత్వము ఇంతవరకు కొలంబో సమావేశ రాజ్యాలకు అధికారికంగా ఎట్టి సందేశాన్నివ్వలేదు.

1959 అధినప్రాంత రేఖగా చైనీయులు చెప్పే శ్రేణికిమించి ముందుకు చొచ్చుకొని వచ్చిన ఈ సంఘటన మినహా చైనా మరెట్టి ఉల్లంఘనమ ఇంతవరకు జరుపలేదు.

ఇద్దరు కేంద్రమంత్రుల రాజీనామాల ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 25

కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి హఫీజ్ మహ్మద్ ఇబ్రాహిం గనులు ఇంధన శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవ్యాల రాజీనామాను రాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్ నేడు ఆమోదించారు.

రాష్ట్రపతి భవనము నుండి ఈ సాయంత్రం వెలువడిన పత్రికా ప్రకటనలో పై ఇద్దరు కేంద్ర మంత్రుల రాజీనామాల రాష్ట్రపతి ఆమోదించినటుల వెల్లడింపబడింది. ఆ ప్రకటనలో ఇలా కలదు:-

"భారత రాజ్యాంగపు 75 వ ప్రకరణ క్లాజు [2] అనుసరించి రాష్ట్రపతి హఫీజ్ మహ్మద్ ఇబ్రాహిం కేశవ దేవ మాలవ్యా కేంద్ర మంత్రిమండలి సభ్యత్వాలకు ఇచ్చిన రాజీనామాల విచారముతో ఆమోదించారు.

ఆఫీసులలో పని పద్ధతులు

మాన్యుయల్ తాజా ప్రచురణ

న్యూఢిల్లీ, జూన్ 25

కేంద్ర కార్యదర్శికాలయములో అనుసరించే పద్ధతులు, విధానాలు వివరించే ఆఫీసు మాన్యుయల్ నాల్గవ ముద్రణ ప్రతులను వ్యవస్థీకరణ విధానాల శాఖ ప్రచురించింది.

1958లో బయటిలో తృతీయ ముద్రణ ప్రచురణ అయినప్పటి నుంచి జరిగిన వివిధ మార్పులు యీ క్రొత్త ముద్రణలో చేర్చబడ్డాయి. వ్యవస్థీకరణ విధానాల విభాగం "పనివేగం" గురించిన సమాచార జాబితాలు తయారు చేయనక్కరలేదనీ, ఆయా మంత్రిత్వశాఖలే ఆ పని చూచుకొంటాయనీ 1962 ఆగస్టులో నిర్ణయం జరిగినందున, ఈ ముద్రణలో పనివేగం గురించిన ఆధ్యాయం తొలగించబడింది.

ఇంగ్లీషు, హిందీలలో ద్విభాషా మాన్యుయల్ అచ్చులో వున్నది. ఈ ఆంగ్ల ముద్రణ ముందుగా 1963 లో యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషను నిర్వహించే పోటీ పరీక్షలకు అభ్యర్థుల వుపయోగం నిమిత్తం ప్రచురించబడింది.

రక్షణమంత్రి చ్యవన్‌తో యు.ఎస్. రాయబారి సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 25

అమెరికన్ రాయబారి ప్రొఫెసర్ గాల్‌బ్రైత్ భారతదేశానికి అమెరికా సైనిక సామగ్రి సరఫరా వ్యవహారాల చూచే అధికారి మేజర్ జనరల్ జాన్ ఇంథెల్లె వెంట నేడు భారత రక్షణ మంత్రి శ్రీ చ్యవన్‌ను కలుసుకొని వచ్చే ఆర్థికసంవత్సరము యునైటెడ్ స్టేట్సు భారతదేశానికి ఇవ్వనున్న సైనిక సహాయాన్నిగూర్చి తెలిపారు. భారత విమాన దళానికై రాడార్ మరియు కమ్యూనికేషన్సు సౌకర్యాల అభివృద్ధి భారత విమాన రవాణాశక్తి హెచ్చింపు భారత పర్వత సైనిక డివిజన్‌లకు సహాయము భారత సైనిక మరియు విమానదళ ఇతర అవసరాల గూర్చి భారత రక్షణమంత్రితో వీరు చర్చించారు.

నగరంలో కొత్త వార్తాసంస్థ

మూడుభాషల్లో వార్తల సప్లయికి ఏర్పాటు

హైద్రాబాదు, జూన్ 25

తెనుగు, ఇంగ్లీషు, ఉర్దూభాషలలో పత్రికలకు వార్తలు సప్లయిచేసే క్రొత్తసంస్థ ఒకటి "అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఆంధ్రా" అనుపేరుతో త్వరలో ప్రారంభం కానున్నది.

కేవలం వార్తలే కాకుండా అతి ముఖ్యమైన ఫొటోబ్లాకులుకూడా సప్లయి చేయగలదని తెలుస్తున్నది

ఈసంస్థలో చదాదారులైనవారా పత్రికలుకోరే పక్షంలో ఫీచర్లు (ప్రత్యేక వ్యాసావళులు) కూడా సప్లయి చేయనున్నది.

జూన్ 28 వ తేదీ సాయంత్రము ఐదుగంటలకు మంత్రి శ్రీ వి. సి. సుబ్బారెడ్డి ఈ సంస్థకు ప్రారంభోత్సవము చేస్తారు. ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించడానికి గవర్నర్ శ్రీ నగేశ్ కోరబడ్డారు.

గ్రీక్ కైప్రైట్ ఉపాధ్యాయుల సమ్మె

నికోసియా, జూన్ 25

రిటైర్‌మెంట్ వయస్సు ను 55 సంవత్సరాలకు నిర్ణయించినందు వల్ల ఆక్షేపణ తెలుపుతూ రెండు వేల గ్రీక్ కైప్రయిట్ ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయులు 24 గంటలు పని మానివేశారు. వీరు రిటైర్‌మెంట్ వయస్సు 60 సంవత్సరాలుండాలని కోరుతున్నారు.

శ్రీ కె.ఎం. మున్షీ అభిప్రాయం

సైనికంగా పటిష్ఠమయ్యేవరకు ఆత్యయిక పరిస్థితి కొనసాగాల్సిందే

బొంబాయి, జూన్ 25

చైనా ఛాలెంజిని ఎదుర్కొనే స్థితికి మనము వచ్చేంతవరకు జాతీయ అత్యవసర పరిస్థితి కొనసాగవలసిందేనని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ కె. ఎం. మున్షీ అభిప్రాయ డినారు.

మనదేశము సైనికంగా బాగా బలపడాలి. పొరుగు దేశాలకు మనతో యుద్ధానికి తలపడుదామన్న భావన కలుగనంత బలిష్ఠమైన జాతిగా మనం రూపొందాలి అని శ్రీ కె. ఎం. మున్షీ సూచించారు. నేటి అత్యయిక పరిస్థితి దాని పరిణామాలగూర్చి ప్రసంగిస్తూ ప్రస్తుత పరిస్థితి రెండు అంశాల మధ్యనుండు ఉంచుతున్నదన్నారు. 1 మన దేశముపై దాడి జరిగే అవకాశము. 2 అట్టి స్థితిని ఎదుర్కొనడానికి మనము ఆయత్తము కావాల్సిన అవశ్యకత. ఈ రెండు అవసరాలు పూర్తి కానంత వరకు ఈ ఆత్యయిక స్థితిని ఎత్తి వేయడములో అర్థము కాన్పించదు అని ఈ స్వతంత్ర పార్టీ నాయకుడన్నారు.

ఇండియా-చైనాల మధ్య ఉత్పన్నమైన వివాదాన్ని వ్యాఖ్యానిస్తూ ఇది ప్రజాస్వామ్యము మరియు నియంతృత్వము మధ్య సాగుతున్న పోరన్నారు. మన దేశాన్ని సైనికముగా పటిష్ఠం చేయడానికై ప్రజలు పన్నుల భారాన్ని భరించక తప్పదని చిన్న రాజ్యాలు సహితం జాతీయ ఆదాయములో ఎనమిది శాతం వరకు దేశరక్షణకై వాడుతుండగా మనము 2 న్నర శాతాన్ని మాత్రమే వెచ్చిస్తున్నామన్నారు. ఇప్పుడు ఈవ్యయం 5 శాతానికి పెంచబడిందన్నారు మున్షీ. చైనా దాడి పాలకీయ మత తదితర సంకుచితత్వాల విడనాడటానికి గొప్ప అవకాశాన్నికలిగించినదని ప్రజలు పొరపు చేయాలని ఎక్కువ త్యాగాల చేయాలని కోరారు. ఉత్పత్తిని ఇంకా పెంచాలన్నారు. ప్రాథమిక స్వత్వాలకు సంబంధించిన రాజ్యాంగములోని 14 మరియు 19 ప్రకరణాల సస్పెండు చేయడాన్ని మున్షీ సమర్థించారు.

జులై 20, 21లో రాష్ట్రాల కార్మిక మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 25

పారిశ్రామిక రంగంలో సమ్మెలు లాకౌట్లు లేకుండా ప్రశాంతత ఎలా పరిపోషింపబడుతున్నది సమీక్షించుకొనడానికి రాష్ట్ర కార్మిక మంత్రులు జులై 20, 21 తేదీలలో ఢిల్లీలో సమావేశ మవుతున్నారు.

పారిశ్రామిక శాంతి, పన్నుల వ్యతిరేక ఆందోళనల గూడా రాష్ట్రాల కార్మిక మంత్రులు పరిశీలించుతారు. వీరి సమావేశానికై ఎట్టి ఎజెండా నిర్ణయింపబడలేదు. ఉత్పత్తి హెచ్చింపు జీవన వ్యయప్రమాణం పెరుగుదల ప్రావిడెంట్ ఫండ్ రేటు మున్నగు అంశాలు గూడా వీరి సమావేశంలో చర్చింపబడుతాయి. కేంద్ర కార్మిక మంత్రి గుల్జారీలాల్ నందా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు.....

గుండెపోటుతో ఏడెన్ ముఖ్యమంత్రి మృతి

ఏడెన్, జూన్ 25

ఏడెన్ స్టేట్ ముఖ్యమంత్రి హసన్ అలీబయుమీ నిన్న లండన్‌లో గుండెపోటు వ్యాధితో మరణించారు.

జులై 12న ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం

క్రొత్త పి. ఆర్. ఓ. ఎన్నికకై ప్రదేశ్ కార్యవర్గ తీర్మానం

హైద్రాబాదు, జూన్ 25

క్రొత్త ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్‌ను ఎన్నుకోడానికి జులై 12న ఎ.పి.సి.సి. సర్వసభ్య సమావేశాన్ని జరుపాలని నేడు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయించింది. క్రొత్త పి. ఆర్. ఓ ఎన్నికయ్యేవరకూ ప్రస్తుత పి.ఆర్.ఓ శ్రీ తులసీదాస్ జాధవ్ కొనసాగుతారు.

గత సంవత్సరం నిబంధనావళి ప్రకారంవిధిగా నాల్గింట మూడు వంతుల మెజార్టీతో ప్రదేశ్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం వారు ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరును ఎన్నుకోలేకపోయారు. అందువల్ల కాంగ్రెస్ కార్యవర్గం శ్రీ తులసీదాస్ జాధవ్‌ను నామినేట్ చేసింది. అప్పట్లో పి. ఆర్. ఓ. ఎన్నికకై మంత్రివర్గీయులు ప్రతిపాదించిన అభ్యర్థికి 178ఓట్లు ప్రత్యర్థి వర్గంవారి అభ్యర్థికి 81ఓట్లువచ్చాయి.

గత ఆదివారం నాడు జరిగిన పి.సి.సి. సర్వసభ్య సమావేశంలో కార్యవర్గ సభ్యుడుగా శ్రీ కోటవున్నయ్య మంత్రి వర్గీయులవ్యక్తిగా 208 ఓట్లు పొంది గెలుపొందారు. ప్రత్యర్థి వర్గంవారికి 78ఓట్లేవచ్చాయి. కాగా మంత్రి వర్గీయులబలం పెరిగినట్లు స్పష్టపడింది. తర్వాత కొందరు కాంగ్రెసు ప్రముఖుల ప్రవర్తనను నిరసిస్తూ తేబడిన తీర్మానం కూడా 209-96 వ్యత్యాసముతో ఆమోదింపబడినందున మంత్రి వర్గంవారి బలం మరింత స్పష్టపడింది.

ప్రదేశ్ కాంగ్రెసు రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ కాధవ్‌పై అవిశ్వాస తీర్మానం, క్రొత్త పి. ఆర్. ఓ. ఎన్నికను కోరుతూ తీర్మానం క్రిందటి సమావేశములో ప్రతిపాదింపబడగా అవి కార్యవర్గ పరిశీలనకునివేదించబడ్డాయి. నేటి కార్యవర్గ సమావేశంలో ఆరెండుతీర్మానాలూ చదివి వినిపింపబడ్డాయి. తరువాత కార్యవర్గం క్రొత్త పి. ఆర్. ఓ ఎన్నికకై సర్వసభ్య సమావేశాన్ని జులై 12 న ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు ప్రదేశ్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య విలేఖరులకు తెలిపారు.

కాంగ్రెసు నియమావళి ప్రకారం ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ప్రతి యేడూ జూన్ 30 తర్వాత జరిగే మొదటి సమావేశంలో హాజరైన వారిలో నాల్గింట మూడు వంతుల మెజార్టీ పొందినవారిని పి.ఆర్. ఓగా నియమించాల్సి ఉన్నట్లు కూడా శ్రీ బ్రహ్మయ్య పేర్కొన్నారు.

5 గురి వాకౌట్

కార్యవర్గ సమావేశంలో ప్రత్యర్థి వర్గంవారు తెచ్చిన ఒక పాయింటాఫ్ ఆర్డరును అధ్యక్షుడు తోసివేయగా నిరసన సూచకంగా 5 గురు సమావేశంనుండి వాకౌట్ జరిపారు. ఈ పాయింటాఫ్ ఆర్డరు జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లకు సంబంధించినది. క్రిందటి కార్యవర్గ సమావేశంలో జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల జాబితా తయ్యారికై ముగ్గురు సభ్యుల కమిటీ ఒకటి నియమింపబడింది. అందులో ప్రత్యర్థి వర్గం ప్రతినిధి కూడా ఒకరు ఉన్నారు. ఆ కమిటీ డి. ఆర్. ఓల జాబితాతయారు చేయలేక పోయినట్లు నేటి సమావేశములో అధ్యక్షులు నివేదించారు. కాగా ఆ జాబితా తయారీ బాధ్యత కార్యవర్గం తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సూచనకు శ్రీ వి.వి. రాజు పాయింటాఫ్ ఆర్డర్ తేగా అది తోసివేయబడింది. 5 గురు వాకౌట్ జరిపిన అనంతరం జులై 12న ప్రదేశ్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయబడాలని ప్రదేశ్ కార్యవర్గం ఏకగ్రీవముగా తీర్మానించింది.

ఏర్ హోస్టెస్‌లు పెళ్ళిళ్ళు చేసుకోవచ్చు

అంతర్జాతీయ కార్మిక వ్యవస్థ తీర్మానం

జెనీవా, జూన్ 25

ఏర్ హోస్టెస్‌లు ఉద్యోగాలు విడిచి పెట్టకుండానే పెండ్లాడే హక్కును బలపరుస్తూ అంతర్జాతీయ కార్మిక వ్యవస్థ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానానికి అనుకూలముగా 166 ఓట్లు, వ్యతిరేకంగా 12 ఓట్లు, వచ్చాయి. ఉద్యోగుల వివాహ పరిస్థితి జాతి, మతవంటివి భర్తరఫ్‌కు న్యాయమైన హేతువులుగా అంగీకరించరాదని కూడా తీర్మానంలో ఉంది.

చాలా ఏర్‌లైన్స్‌వారు ఏర్ హోస్టెస్‌లు పెళ్ళిళ్లు చేసుకోరాదని నిబంధించి ఉన్నారు. ఈ తీర్మానంద్వారా-అంతర్జాతీయ కార్మిక వ్యవస్థ నిర్ణయాలను మన్నించ నిర్ణయించిన దేశాల్లోనైనా-ఈ నిబంధనకు ఇక స్వస్తి చెప్పాల్సి ఉంటుంది.

ఆయుధాగారాల్లో 4 రెట్లు ఉత్పత్తి

త్వరలోనే సైనికావసరాలన్నీ దేశీయ ఉత్పత్తులనుండే సప్లయి చేయగల స్థితి

న్యూఢిల్లీ, జూన్ 25

దేశంలో అవాంతర పరిస్థితి ఏర్పడినప్పటినుండి ఆయుధ కర్మాగారాల్లో ఉత్పత్తి నాల్గు రెట్లు పెరిగిందని తెలుపబడుతున్నది. సైనిక శాఖకు కావలసిన మొత్తం ఆయుధావసరాలన్నింటినీ త్వరలోనే మనదేశం తయ్యారీలనుండే సప్లయి చేయడం సాధ్యంకాగలదని కూడా తెలుపబడుతున్నది.

దేశంలో ఆయుధావసరాల్ని తీర్చడానికి ఉద్దేశిస్తూ ఆరు కొత్త ఆయుధోత్పత్తి కర్మాగారాల్ని స్థాపిస్తున్నారు, అవి మరో రెండు మూడేళ్ల లో ఉత్పత్తి మొదలుపెడుతాయి. ఇప్పుడున్న ఆయుధ కర్మాగారాల్లో కొత్త తరహాల ఆయుధాల్ని, మందుగుండు సామగ్రిని తయారు చేస్తున్నారు.

ఒక కొత్త రీతి ఆటోమాటిక్ రైఫిల్‌ను భారతీయ సాంకేతిక నిపుణులే డిజైన్ చేసి తయారుచేస్తున్నారు. ఇవికూడా భారీ యెత్తున తయారవుతున్నాయి.

భారీ ఆయుధాలను యంత్ర పరికరాల్ని కూడా దేశంలో అధికంగా ఉత్పత్తి చేస్తున్నారు.

నవంబరు 8 న కెన్యాకు స్వాతంత్ర్యం

లండన్‌లో ఒప్పందంపై సంతకాలు

లండన్, జూన్ 25

కెన్యాకు నవంబరు 8 న స్వాతంత్ర్యము ప్రకటించబడగలదు.

ఇందుకై గతరాత్రి కామన్వెల్తు కార్యదర్శి డంకన్ శాండ్స్, ప్రస్తుతము లండన్ కువచ్చిన కెన్యామంత్రులు ఒక ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ ఒప్పందాన్ని నేడు పార్లమెంటులోను, బ్రిటిష్ ప్రభుత్వ శ్వేతపత్రంగానుకూడా విడుదలచేస్తున్నారు.

మహిళలచే పర్వత శిఖరారోహణ

అమీయాబాదు, జూన్ 25

ముగ్గురు యువతులతోకూడిన పర్వతారోహక జట్టు ఒకటి జూన్ 20నాడు హిమాలయా పర్వతశ్రేణికి చెందిన గర్వాల్ ప్రాంతంలో 22047అడుగుల ఎత్తునగల మాతృశిఖరాగ్రానికి చేరుకొని విజయం సాధించారని ఇక్కడికి అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

లోగడ ఇదే శిఖరానికి చేరుకోవడానికయి మహిళలజట్టు ఒకటి చేసిన ప్రయత్నం విఫలమైనది.

శిఖరాగ్రానికి 100 అడుగుల దూరములో ఉండగా వాతావరణం సానుకూలించనందున వారి ప్రయత్నము విఫలమైనది.

ముగ్గురు యువతులతో కూడిన పై జట్టు ఈనెలారంభములో కైలాస్ 22,742అడుగులు), మరోశిఖరాన్ని (22,290అడుగులు) చేరుకొన్నారు.

ప్రకటన
స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్
(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సబ్సిడరీ)
ప్రత్యేక చట్టంక్రింద ఇండియాలో ఏర్పాటు చేయబడినది
సభ్యుల బాధ్యత పరిమితమై వున్నది.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్
మేనేజిమెంటు వారు
గుల్బర్గా జిల్లా (మైసూరు స్టేటు)లో
నేడమ్ బ్రాంచి
26-6-63 బుధవారము నుండి
ప్రారంభించుచున్నామని తెలుపుటకు
సంతసించుచున్నారు.

బొకారో కర్మాగారంపై సంప్రదింపులు

యు.ఎస్. రాయబారితో 45 నిముషాల సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 25

ప్రభుత్వ విభాగాలలో పర్వతపనులకు నాల్గవ ఉక్కు కర్మాగారం "బొకారో"కు అమెరికాకు చెందిన సహకారాన్ని గూర్చి కేంద్ర ఉక్కు-భారీ పరిశ్రమల మంత్రి టి.టి. కృష్ణమాచారి అమెరికా రాయబారి జె.కె. గాల్‌బైత్ మధ్య సమావేశం జరిగింది.

నలుబదిఐదు నిముషాలపాటు జరిగిన ఈ సంప్రదింపులందు ఉక్కు, ఇనుము శాఖ కార్యదర్శి టి.ఎన్. చతుర్వేది, యు.ఎస్. కౌత్య కార్యాలయములోని అర్థికసలహాదారు వైలర్‌వుడ్ పాల్గొన్నారు. ఈ సంప్రదింపుల గూర్చి యు.ఎస్. మరియు భారతీయవర్గాలు ఇంతవరకు పెదవి విప్పలేదు. బొకారో కర్మాగారానికి అవసరమైన ముడి పదార్థాలు, ఆర్థికసహాయాన్ని గూర్చి ఈ సమావేశములో చర్చించినటుల తలచబడుతున్నది.

అస్సాంలో వరదలకు ముగ్గురి మృతి

పదహారు గ్రామాలు జలమయం

గౌహతి, జూన్ 25

అస్సాం రాష్ట్రములో వరదలవల్ల ఇప్పటి వరకు ముగ్గురు ప్రాణాల కోల్పోయారు. నవగాంతిల్లాలో ఈ నెల 21న ఈ ముగ్గురు కపిలి, బోరాపారి నదుల ప్రవాహాలందు ఈ ముగ్గురు చిక్కుకొట్టుకోపోయారట. ఈ నదుల వరదలకు చాలా పశువులు, కోళ్లు గూడా కొట్టుకొనిపోయినవి.

బోరాసాని, కపిలి, జమున నదుల వరదలవల్ల పదహారు మౌజాలకు చెందిన ఒకటిన్న ప్రజలు తెబ్బతిన్నారు. బ్రహ్మపుత్రా, కపిలి నదుల వరదలే వీని పడ్డునగల ప్రజలను భయభ్రాంతులు చేస్తున్నాయి. వరదలమధ్య చిక్కిన చాలా గ్రామాలకు వెళ్ళడానికి అవసరమైన సామాగ్రిని చేరవేయడానికి బోట్లు ఉపయోగింపబడుతున్నవి. నవగాంగ్, గౌహతిమధ్య శకటముల రాకపోకలకు అవరోధం ఏర్పడింది.

బొంబాయిలో 175 వందల గ్రాముల బంగారం స్వాధీనం

బొంబాయి, జూన్ 25

బొంబాయిలోని ఒక ప్రముఖ బంగారు వ్యాపారి ఇంట సోదా చేయగా ఈ మధ్య 6500 గ్రాముల బంగారం దొరికింది. తన ఆవకట్టిందని గ్రహించగానే ఆ వ్యాపారి ఆ బంగారాన్ని బ్రిటిష్ బయట పారేయడానికి ప్రయత్నించాడు. ఆయన యింటిగోడ ప్రక్కన పంపుమీద కూర్చున్న పావురానికి ఆ బంగి వెళ్ళి తగిలింది.

బొంబాయిలోనే మరొక యింట్లో 11,000 గ్రాముల బంగారము దొరికింది. అందులో సగం మొత్తం విదేశీ ముద్రలుగల బంగారపు కడ్డీల రూపములో వుంది. మిగిలినది కరిగించినదని అక్కడి మూసలు, పరికరాలను బట్టి తెలిసింది. ఈ బంగారము బొంబాయిలోని ఒక ప్రముఖ బంగారపు వ్యాపారిదని తెలిసింది.

నేటి రాత్రి
ఆదనముగా చేర్చబడిన వాటితో
క్రొత్త ప్రింటు
కె. ఆసిఫ్స్ ఉత్తమ సాంఘిక చిత్రము
మొగలేఆజం
తా: దిలీప్ కుమార్, మధుబాల, పృథ్వీరాజ్.
అంజలి
(డీలక్స్ థియేటర్) సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-15, 9-30.
స్త్రీలకు ప్రత్యేక వసతి గలదు.

తగ్గింపు రేట్లపై
నటరాజ్
(సికింద్రాబాద్) నేడు
నేడు, రేపు
ప్రతిరోజు సా॥ 2-30 కు
ప్రత్యేక మ్యాట్నీ:
పతిరాజా వారి;
బీదల పాట్లు
(తెలుగు)
తా: లలిత, పద్మిని. రాగిణి, నాగయ్య.

శోభకృత్ సం॥ ఆషాఢ శు॥ పంచమి ఉ 10-46 మఖ సా 4-0 బా స 12-32 మొ: 2-14 వరకు (శాలివాహన శకము: 5-4-1885) 26-6-1963 బుధ వారము

"పురుషుండు పైతన్యాత్ముండు నరనాయక ప్రకృతి చేతనా రహిత జగద్ధురం బురుషుని వెలుఁగునఁబాధరియించుచు బురుషుఁ దిగుచుఁ దనమెయిఁ దిరుగున్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
26 జూన్ 1963
బుధ వారము

ఎగుమతులలో పెరుగుదల

—(o)—

అనేకమైన అడ్డంకులను, అరిష్టాలను యెదుర్కొన్న తరువాత క్రమక్రమముగా మన దేశపు యెగుమతులలో ప్రోత్సాహకరమైన అభివృద్ధిజరుగుచున్న సూచనలు కనుపించు తున్నవి. క్రిందటి మేనెలలో మన దేశము విదేశాలకు 66 కోట్ల రూపాయల విలువగల సరుకులను యెగుమతి చేసినట్లు భారత ప్రభుత్వ అంతర్జాతీయవ్యాపార మంత్రాంగము వెల్లడి చేసిన వివరాల వలన తెలియుచున్నది. అరవై ఆరు కోట్ల రూపాయల విలువగల సరుకులు యింతకు ముందు యే నెలలోను మన దేశమునుండి యెగుమతి చేయబడలేదు. మన అంతర్జాతీయ వ్యాపారము క్రమబద్ధముగా జరుగుచున్న నాటినుండి రికార్డు చేయబడిన అంకెల వివరాలను పరిశీలించినచో గడచిన మేనెల యెగుమతుల గ్రాపురేఖ చాలా పైకి వెళ్ళినదని స్పష్టము కాగలదు. క్రిందటి సంవత్సరము మే నెలలో మనదేశపు యెగుమతుల విలువ 56 కోట్ల రూపాయలు మాత్రమే; క్రిందటి సంవత్సరము ఏప్రిల్, మే మాసాల యందు జరిగిన యెగుమతుల కంటె యీ సంవత్సరము ఏప్రిల్, మే మాసాల యందు జరిగిన యెగుమతుల విలువ 21 కోట్ల రూపాయలు యెక్కువ ఈ సంవత్సరము ఏప్రిల్, మే మాసాలలో అత్యధికమైన యెగుమతులు జరిగినవి కనుకనే కాబోలు గడచిన సంవత్సరము యిదే సమయములో మన దేశము యెదుర్కొన్న విదేశీ ద్రవ్యమారకయిబ్బందులు తిరిగి యీ సంవత్సరము పునరావృత్తము కాలేదు.

నిజానికి మేనెల యెగుమతులకు అంత అనువైన సమయము కాదని వాణిజ్యవేత్తల అభిప్రాయము; యెగుమతులకు 'సీజను' కాని సమయమున భారీయెగుమతి వ్యాపారము జరుగడము ఆశ్చర్యకరమైన విషయము. సంవత్సరములో అన్ని నెలలకంటె మేనెలలోనే యెగుమతులు పూర్తిగా పడిపోగలవన్నది సాధారణమయిన "వ్యాపార" సమ్మకము. కాని యీ సంవత్సరపు మేనెల యెగుమతులు యీ నమ్మకము సరియైనది కాదని తేల్చివేసినవి. అంతర్జాతీయ వాణిజ్య రంగమున అనుకోకుండా సంభవించిన సూర్పుల వలననో లేక మన దేశపు వాణిజ్యరంగమున కలిగిన తాత్కాలికమైన పరిణామాల కారణముచేతనో మేనెల యెగుమతులు పాదరసము వలె పైకి యెగబ్రాకలేదు; సుస్థిరమైన వాణిజ్య వాతావరణములోనే మన యెగుమతులు పెరిగిపోయినవి. ఇందుకు నిదర్శనముగా వాణిజ్యవేత్తలు వివరించుచున్న రెండు మూడు విషయాలను ఉదాహరించవచ్చును; అంతర్జాతీయ మార్కెట్‌లో గాని లేక ప్రత్యేకమైన మరే మండలములో గాని కలిగిన ధరల మార్పుల వలన మన యెగుమతులు పెరుగలేదు. అంతేగాక అంతర్జాతీయ మార్కెట్‌లో యేవో కొన్ని సరుకుల కొరత యేర్పడుట వలన మన యెగుమతులు పెరుగలేదు; అన్నిరకాల సరుకులు గడచిన మేనెలలో ఎగుమతి చేయబడినవి.

ఈ రెండు మూడు కారణాల దృష్ట్యా మే నెల యెగుమతులు సుస్థిరమైనవని తాత్కాలికమైన వాణిజ్యపు ఆటుపోటుల వలన పెరిగినవి కావని భావించవచ్చును. ఇటీవల పంచదార కొరత యేర్పడక పోయినచో మన యెగుమతులు యింకను పెరిగి యుండెడివి; క్యూబాలో చెరకుపంట దెబ్బతినుట వలన కలిగిన అవకాశాన్ని మనము సరిగా వినియోగించుకొనలేక పోయినాము. మొత్తానికి మన అంతర్జాతీయవ్యాపారము ప్రస్తుతము ప్రోత్సాహకరముగా జరుగుచున్నదని చెప్పవచ్చును. ఈ ఆర్థిక సంవత్సరము మొదలయిన కొద్ది రోజులకే యెగుమతుల విలువ హెచ్చుదము యెక్క ఆశాజనకమైన విషయము. మన అభివృద్ధికార్యక్రమాలకు రక్షణ సన్నాహాలకు విదేశీ ద్రవ్య మారకము యెంత అవసరమో ప్రత్యేకముగా చెప్పవలసిన పని లేదు; ఎగుమతులను యెక్కువ చేసి దిగుమతులను సాధ్యమైనంత వరకు తగ్గించవలసి యున్నది. ఆహార ధాన్యాలు సైతము యిప్పటికిని దిగుమతి కావడము దురదృష్టకరమైన సంగతి. ఆహార ధాన్యాల విషయములో మనము స్వయం సమృద్ధిని సాధించగలిగినదో మన అంతర్జాతీయ వ్యాపారము మరింత లాభదాయకము కాగలదు.

సుకర్నోను మచ్చిక చేసుకొనే పన్నుగడ

కాశ్మీర్ సమస్యపై సహకారం కోరిన పాకిస్తాన్

కరాచీ, జూన్ 25

కాశ్మీరు సమస్యపై భారతదేశంతో సంక్రమించిన వివాదంపట్ల పాకిస్తాన్‌కు గట్టిఅండగా నిలువాల్సిందని గవర్నరాత్రి పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ఇండోనేషియా అధ్యక్షుడు డా॥ సుకర్నోకు ఘనమైన విందుచేస్తూ అభ్యర్థించాడు.

ప్రెసిడెంట్ సుకర్నోను మచ్చిక చేసుకొనే పన్నుగడలో ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ పశ్చిమ ఇరియన్ సమస్యలవలనుండి విముక్తి పరిచినందుకు డా॥ సుకర్నోను అభినందించాడు. ఇటువంటి వలసవాదపు తొలగింపేందుకు ఇండియా-పాకిస్తాన్ మధ్య కాశ్మీరు విషయమై సాగుతున్న వివాదపట్ల కూడా డా॥ సుకర్నో గట్టిమద్దతునకు ఇవ్వగలడని ప్రెసిడెంట్ అయూబ్ కోరాడు.

ఈవిందు సందర్భంగా డా॥ సుకర్నో మాట్లాడుతూ 20వ శతాబ్దం విప్లవ శతాబ్దమన్నాడు. పాకిస్తాన్‌లో 1958 లో జరిగిన విప్లవం కూడా ప్రజలకు మంచిస్థాయి జీవితం లభ్యమగుటానికి ఉద్దేశించినదేనన్నాడు. వజ్రాలుతాపిన ఛురికను డా॥ సుకర్నో ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్‌కు బహూకరించాడు.

నిన్న ఇండోనేషియా విదేశాంగ మంత్రి డా॥ సుబాంద్రియో, పాక్ విదేశాంగమంత్రి జుల్ఫికర్ అలీ భుట్టోలు కూడా చర్చలు జరిపినారు, అన్ని సమస్యలూ శాంతియుత పరిష్కారానికి పూనుకోవడానికి ఉభయదేశాలనుంచి స్నేహభావం పెంపొందగలదని ఇరువురూ ఏకాభిప్రాయం తెలియజరుచుకొన్నారట.

ప్రత్యక్షచర్యోన్మాదం

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీరులోని రెండు ప్రధాన రాజకీయ పక్షాలూ గతకొన్నాళ్ళుగా కాశ్మీరువిముక్తికై ప్రత్యక్ష చర్య జరపాలని ప్రబోధిస్తున్నాయని రావల్పిండి నుండి వార్త అందింది.

ప్రతిరక్షణమైన ఆల్ జమ్ము అండ్ కాశ్మీరు ముస్లిం కాన్ఫరెన్సువారు, పాలకపక్షమైన లిబరేషన్ లీగ్ వారూ ఒకేపాట పాడుతున్నారు. ఆదివారం నాడు ముజఫరాబాదులో ఆజాద్ కాశ్మీరు అధ్యక్షుడు ఖుర్షీద్ అధ్యక్షతన లిబరేషన్ లీగ్ కార్యవర్గం సమావేశమై కాశ్మీరు ప్రజలు స్వయంనిర్ణయాధికారం పొందేందుకు ప్రత్యక్ష చర్యకై ఆయత్తం చేయాలనికోరింది.

ముస్లిం కాన్ఫరెన్సువారు రాజా హైదర్ ఖాన్ అధ్యక్షతనపీర కోటలో సమావేశమై కాశ్మీరు విముక్తిఉద్యమాన్ని పునరుద్ధరించేందుకు అయూబ్ ఖాన్ ప్రభుత్వపు పూర్తి మద్దతు కోరింది.

రక్షణవ్యయానికి ఆమోదం

వర్తమాన ఆర్థిక సంవత్సరములో రక్షణశాఖ క్రింద, రక్షణ సర్వీసుల క్రింద కేటాయించబడిన మొత్తం 12 కోట్ల వ్యయానికి పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ నిన్న ఆమోదం తెలిపింది. ఇందులో 9 కోట్ల 79 లక్షలు రక్షణ శాఖకు, 2 కోట్ల 30 లక్షలు రక్షణ సిబ్బందికి కేటాయించారు.

శ్రీ దండు వెంటయ్య మృతి

సికింద్రాబాద్, జూన్ 25

ఆంధ్ర వాణిజ్య మండలి మాజీ ఉపాధ్యక్షుడు సికింద్రాబాద్ స్థానిక సలహాసంఘం అధ్యక్షుడగు శ్రీదండు వెంటయ్య నిన్న చనిపోయారు. ఆయన మృతిపట్ల సంతాప సూచకంగా నేడు ఆంధ్ర వాణిజ్య మండలి కార్యాలయం మూసివేయబడింది.

కల్తీనెయ్యి విక్రయానికి రూ. 300 జరిమానా

హైదరాబాదు, జూన్ 25

కల్తీ నెయ్యి విక్రయించాడన్న నేరముపై దోమలగూడాలోని కిరాణ వ్యాపారి నందూలాల్ రేవచంద్‌కు నగర ఆరవ మెజిస్ట్రేట్ శ్రీ బి. రామనారాయణరెడ్డి 300 రూపాయలు జరిమానా విధించారు.

మహిళాసభకు పిలువబడిన ఒకేఒకపురుషుడు

న్యూఢిల్లీ, జూన్ 25

మాస్కోలో నిన్న ప్రారంభమైన ప్రపంచ మహిళా సభకు ఆహ్వానింపబడిన ఒకే ఒక్క పురుషుడు వ్యోమయాత్రికుడు వాలెంతీనా టెరిష్కోవ్.

ప్రపంచ మహిళా సభకు భారత ప్రతినిధివర్గ సభ్యురాలుగా వెళ్ళిన శ్రీమతి కే. లక్ష్మి చక్రవర్తి (ఎం-పి.) సూచనపై ఈ ఆహ్వానం టెరిష్కోవ్‌కి అందింపబడింది.

నెహ్రూ సాక్ష్యమివ్వాలని ఫ్లాష్ పబ్లికేషన్ కేసు నిందితుల డిమాండ్

హైదరాబాదు, జూన్ 25

"ఫ్లాష్ నెంబరు-10" పుస్తకంలో కేవలం విషయాలు మాత్రమే కాకదానిలో వ్రాసిన భాష, విశేషణాలు మున్నగునవి అభ్యంతరకరమైనవని, నగర ఆరవ మెజిస్ట్రేట్ కోర్టులో ఫ్లాష్ ప్రచురణ కేసులో విచారణ జరుపుతున్న స్పెషల్ పబ్లికు ప్రాసిక్యూటరు చెప్పారు. రక్షణ నిబంధనలను దృష్టిలో ఉంచుకుని ఈ కేసులోముద్దాయిలు నిందితులా? కాదా? అన్న విషయాన్ని పరిశీలించాలనీ ఆయన అన్నారు.

ప్రాసిక్యూషన్ వాదన ముగిసింది. తాము నిర్దోషులమనినిందితులు ప్రకటనలు సమర్పించారు.

తాము ప్రధాని నెహ్రూ, ముఖ్యమంత్రి సంజీవరెడ్డి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య ప్రభృతులను కోర్టులో విచారించదలిచామని నిందితులంతా ఒకే జాబితాను సమర్పించారు.

మాస్కోలో ప్రపంచ మహిళాసభ ప్రారంభం

119 దేశాల నుండి 2 వేలమంది హాజరు: మొదటిరోజే ఇటలీ ప్రతినిధివర్గం వాకౌట్

మాస్కో, జూన్ 25

మాస్కోలో ప్రపంచ మహిళాసభ నేడు ప్రారంభమైంది.

నిన్నటి సమావేశంలో ఒక జపాన్ ప్రతినిధి అమెరికాను దుయ్యబట్టడం ప్రారంభించగా ఇటాలియన్ మహిళా ప్రతినిధివర్గం వాకౌట్ జరిపింది. ఇటలీ ప్రతినిధివర్గంలో కమ్యూనిస్టులు, కమ్యూనిస్టేతరులూ కూడా ఉన్నారు. ప్రచ్ఛన్న యుద్ధ సమస్యలను మహిళా సభ చర్చల్లోకి ప్రవేశపెడుతున్నందుకు వారు ఆక్షేపించారు.

అత్యధునాతన సమావేశ మందిరంలో నిన్న ప్రారంభమైన ప్రపంచ మహిళా సమావేశానికి 119 దేశాల నుండి 2 వేలమంది ప్రతినిధులు హాజరవుతున్నారు.

ఈ సమావేశంలో ప్రప్రథమవ్యోమగామి మహిళ వాలెంటీనా టెరిష్కోవ్‌కు ఘనస్వాగతం ఇవ్వబడింది. రష్యా ప్రధాని కృశ్చేవ్ శుభసందేశం పంపాడు.

ప్రపంచ మహిళాసభ నేడు తిరిగి సమావేశమైనప్పుడు క్యూబా ప్రతినిధి నిన్నటి జపాన్ ప్రతినిధివలెనే అమెరికా తదితర పాశ్చాత్య రాజ్యాలు విధానాలను విమర్శించుచూ ప్రసంగించడం ప్రారంభించగా ఇటాలియన్ ప్రతినిధివర్గం రెండోసారి కూడా వాకౌట్ జరిపింది. ప్రపంచ మహిళల ఐక్యతకు ఉద్దేశిస్తున్న యీ సమావేశములో విభేదాలను రెచ్చగొట్టే ప్రసంగాలు కూడవని ఇటాలియన్ ప్రతినిధివర్గం వాదించింది. ఈ ప్రతినిధివర్గలోలో అన్నివర్గాలవారు మొత్తం 50 మంది ఉన్నారు.

నిధి సహాయార్థం మెదక్ జిల్లా పోలీసులచే నాటక ప్రదర్శన

హైద్రాబాద్, జూన్ 25

జాతీయ రక్షణ నిధి సహాయార్థము జూన్ 22 నాటి రాత్రి సదాశివపేటలోని సినిమాహాల్‌లో మెదక్ జిల్లాలో పోలీసు సిబ్బందివారు ఒక తెలుగునాటకాన్ని ప్రదర్శించారు. పోలీసు ఐ. జి. శ్రీ ఎ. కె. కె. నాయర్ ఈ నాటకానికి ప్రారంభోత్సవం చేశారు.

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేచర్ సెక్రటరీ శ్రీ జి. వి. రామారావు అధ్యక్షత వహించారు.

దవోమీతో భారత దేశం సౌత్య సంబంధాలు

కొబొనాడ్, జూన్ 25

దవోమీ - భారతప్రభుత్వాలు పరస్పరం సౌత్య సంబంధాల నేర్పాటు చేసుకోడానికి నిర్ణయించుకున్నట్లు ఇక్కడ ప్రకటింపబడింది.

శ్రీ పట్నాయక్‌కు కేంద్రమంత్రి పదవి?

శ్రీనగర్, జూన్ 25

పహల్గాంలో విశ్రాంతి తీసుకుంటున్న ప్రధాని శ్రీ నెహ్రూను ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజు పట్నాయక్ పహల్గాం కు వెళ్ళి కలిశారు. ఉభయుల చర్చల అనంతరం శ్రీ పట్నాయక్ తిరిగి ఢిల్లీకి వెళ్లారు.

శ్రీ నెహ్రూ శ్రీ పట్నాయకులు కేంద్ర మంత్రిమండలిలో ఇద్దరు సభ్యుల రాజీనామావల్ల ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసేవిషయం మాట్లాడుకున్నట్లు భావించబడుతున్నది.

ఈ ఖాళీల్లో ఒకటి ఏదైనా శ్రీ పట్నాయక్‌కు లభించ వచ్చునని తరువాత పోస్టుఖాళీలోల పునర్విభజన జరుగవచ్చునని అభిజ్ఞులు ఊహిస్తున్నారు.

గుట్టుకూలిపడి పందమది సమాధి

దక్షిణకొరియాదీవిలో సంఘటన

సియోల్, జూన్ 25

దాదాపు పందమందికి పైగా కొరియన్‌లు కాజేదీవిలో వర్షాలకు నానిపోయిన ఒక గుట్ట కూలిపడిన ప్రమాదంలో పూడ్చిపోయారు. వీరిలో చాలమంది విద్యార్థులే ఉన్నారు.

అయితే వీరిలో 50 మంది చనిపోయినట్లే స్పష్టమౌతున్నది.

కొజేదీవిలోని చాంగ్ సుంగ్‌పో గ్రామంలో పాఠశాల ఉన్న ప్రదేశం ప్రక్కనే ఉన్న గుట్ట వర్షాలకు కూలింది.

జులై 1 నుండి కర్నూలు జిల్లాలో ఆర్.టి.సి. బస్సులు ప్రారంభం

—64 రూట్లలో 144 బస్సులు

హైదరాబాదు, జూన్ 25

కర్నూలు జిల్లాలో బస్సురూట్ల జాతీయీకరణ అమలు జరిగి జులై 1 నుండి ఆర్.టి.సి. బస్సులు నడుస్తాయి. మొదటిదశ కార్యక్రమంలో 64 రూట్లు చేపట్టబడి 144 బస్సులు నడుపబడుతాయి. రెండోదశ కార్యక్రమం బహుశా యీ సంవత్సరాంతానికి అమలుపరచ బడవచ్చు.

కర్నూలు జిల్లాలో బస్సురూట్ల జాతీయీకరణ రెండు దశలలోనే పూర్తి చేయబడుతుంది.

నేడీ విషయాన్ని నిజాలుగోష్ఠిలో ఆర్.టి.సి. అధ్యక్షుడు వైస్‌అడ్మిరల్ కటారీ వివరించారు. కర్నూలుజిల్లాలో జాతీయీకరింపబడే రూట్లలో ప్రస్తుతం 6500 మంది ప్రయాణీకులకు ప్రయాణావకాశాలుంటే జులై 1 నుండి 7351 మంది ప్రయాణం చేయగల్గుననని ఆర్. టి. సి. బస్సులు ప్రయాణం చేసే దూరం 17576 మైళ్ళు ఉంటుందనీ కటారీ చెప్పారు.

కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోనిలో మూడుడిపోలు ఈవరకే నిర్మించబడ్డాయి. మరో మూడు డిపోలు ఆత్మకూరు, నంద్యాల, ఆళ్ళగడ్డల్లో రెండోదశ కార్యక్రమం అమలుజరిపేటప్పుడు నిర్మాణమౌతాయి.

బస్సురేట్లు పెంపుదల

ప్రయాణీకులు బస్సు ప్రయాణాలకు చెల్లించవలసివచ్చే రేటును మైలుకు 5 న.పైసల నుండి దాదాపు 6 న.పైసల వరకూ పెంచడానికి ఆర్.టి.సి. నిర్ణయించిందనీ అలాగే కనీసరేటు 6 న.పైసల నుండి 10 న.పైసలకు పెంచబడుతుందనీ ప్రభుత్వం ఆమోదించిన వెంటనే ఈ నిర్ణయాలు అమలుపరచబడుతాయనీ కూడా నేడు వైస్‌అడ్మిరల్ కటారీ తెలియజేశారు.

రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు యిచ్చిన ధనంపై వడ్డీక్రింద 47లక్షలు కార్పొరేషన్‌కు చెల్లించవలసి వస్తున్నది. అంతే కాక కార్పొరేషన్ చెల్లించాల్సిన పన్నులు కూడా కోటి 15 లక్షలు యెక్కువయ్యాయి. ఈ అధికవ్యయం కారణముగా బస్సురేట్లు పెంచాల్సి వచ్చినట్లు శ్రీ కటారీ వివరించారు.

బస్సురేట్ల పెంచింపు వల్ల 94 లక్షలు అదనపు ఆదాయం లభిస్తుందని ఆయన అన్నారు. మహారాష్ట్ర, గుజరాత్, మైసూరు రాష్ట్రాల్లో కూడా బస్సురేట్లు పెంచారనీ ఈ పెంపుదల లేకుండా అభివృద్ధి అసాధ్యమనీ శ్రీ కటారీ చెప్పారు.

అలిగఢ్ విశ్వవిద్యాలయంలో హిందీ, ఉర్దూ అభ్యాసానికి రోమన్ లిపి

న్యూఢిల్లీ, జూన్ 25

వచ్చే విద్యాసంవత్సరం నుండి-ముఖ్యంగా ఉర్దూ హిందీ భాషలు మాట్లాడని ప్రాంతాలనుండి విచ్చేసే విద్యార్థులకోసం, ఉర్దూ, హిందీ భాషలు నేర్చుకోవడానికిగా రోమన్ లిపిని అలిగఢ్ విశ్వవిద్యాలయం ప్రవేశపెట్టనున్నది.

అలిగఢ్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ త్యాగీ ఈ విషయం వెల్లడించారు.

దేశంలోని ఇతర ప్రాంతాలనుండి ముఖ్యంగా కేరళనుండి-విశేషించి విద్యార్థులు ఈ విశ్వవిద్యాలయంలో ఉన్నారనీ, రోమన్ లిపిద్వారా వారికి హిందీ ఉర్దూ భాషలు నేర్చుకోనే సౌకర్యం కల్పించాలని తాత్కాలించబడిందన్నారు.

మాస్కోకు ఏర్‌మార్షల్ ఇంజనీర్ ప్రయాణం

జులై నుండి 10 దినాల పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 25

భారత వైమానిక శాఖాధిపతి ఏర్ మార్షల్ ఇంజనీరు జులై 2వ తేదీన వెళ్ళి రష్యాలో 10 దినాలపాటు పర్యటించనున్నారు. ఆయన భార్యా సమేతంగా మాస్కో వెళ్తారు. సోవియట్ ప్రభుత్వ వైమానిక శాఖాధిపతి ఆహ్వానాన్ని పురస్కరించుకొని వెళ్తున్న ఏర్‌మార్షల్ ఎ. ఎం. ఇంజనీరు పర్యటనకు భారత ప్రభుత్వం తరపున వెళ్ళనున్న భూతలిగ్రం బృందం పర్యటనకూ ఏమీ సంబంధంలేదని తెలుస్తున్నది.

చౌదరిపల్లె గ్రామంపై పోలీసు దాడి, లూటీ

(మా విలేఖరి)

మహబూబ్‌నగర్, జూన్ 25

కల్వకుర్తి తాలూకాలోని చౌదరిపల్లి గ్రామములో ఈ నెల 20వ తేదీ పగలు 11 గంటలకు తొమ్మిదిమంది పోలీసులు ఒక హెడ్ కానిస్టేబుల్ కలిసి గ్రామంపై కారణం లేకుండా దాడిజరిపి ఐదుగృహాలను లూటీ చేశారనీ తెలుస్తున్నది,

వీరు ఇండ్లల్లో ప్రవేశించి ఆ గృహాలలోని వారిని స్త్రీ పురుష విచక్షణ లేకుండా హింసపెట్టి తినుబండారాలు గృహపరికరాలు చాలావరకు నష్టపరచినట్లుకూడా తెలుస్తున్నది. పోలీసులు దాడిజరిపిన గృహాల యజమానుల పేర్లు ఇవి; రెడ్డిదోని బక్కయ్య, రెడ్డిదోని బాజాయి, ఎడ్లుల చంద్రారెడ్డి, ఎడ్లుల రంగారెడ్డి, రోసిరెడ్డి వేంకటరెడ్డి ఈ దుస్సంఘటనకు వెనుక ప్రోత్సాహమిచ్చిన వ్యక్తి కూడా ఒకరు ఉన్నట్లు అనుమానించబడుతున్నది.

150 గృహసంఖ్యగల ఈ చిన్న గ్రామములో ఇలాంటి దౌర్జన్యకాండ ఇతరత్రా రెండుసార్లు జరిగినదట. పోలీసులు ఈదాడి అన్న తరువాత కోసిరెడ్డి వెంకటరెడ్డి, ఎడ్లుల కృష్ణారెడ్డి, సీమర్ల పుల్లారెడ్డి, ఎడ్లుల కృష్ణారెడ్డి అను వ్యక్తులను అరెస్టు గావించి కల్వకుర్తికితెచ్చి కస్టడీలో ఉంచి హింసించినట్లు కూడా తెలుస్తున్నది. ఈ విషయం మహబూబు నగరంలోని యస్. బి. కి దరఖాస్తు రూపములో తెలియపరచ బడినది.

కెనడాప్రభుత్వంపై అవిశ్వాసతీర్మానం ఓటమి

ఒటావా, జూన్ 25

గత రాత్రి కెనడా పార్లమెంటు సమావేశం లెస్టర్ పీర్సన్ నాయకత్వాన గల లిబరల్ ప్రభుత్వం మూడోసారి అవిశ్వాస తీర్మానాన్ని యెదుర్కొని 40 ఓట్లమెజార్టీతో గెలిచింది. ఓటింగ్ వివరాలు 113-73.

నల్గురు సోషల్ క్రెడిట్ సభ్యులు ప్రభుత్వ పక్షానికే ఓటు చేశారు. న్యూ డెమొక్రాటిక్ పార్టీవారు తటస్థంగా ఉన్నారు. కన్సర్వేటివులు మాత్రమే అవిశ్వాస తీర్మానాన్ని బలపరిచారు.

చైనా-రష్యా పార్టీ చర్చల సమయంలో మాస్కోకు భారత కమ్యూనిస్టుల హాజరు

న్యూఢిల్లీ, జూన్ 25

మాస్కోలో జులై మొదటివారంలో జరుగనున్న చైనా-రష్యా కమ్యూనిస్టుపార్టీల సిద్ధాంత చర్చలకు భారత కమ్యూనిస్టుపార్టీ ఒక పరిశీలక ప్రతినిధి వర్గాన్ని పంపే ఆలోచనలేదని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

అయితే శ్రీయుతులు సోమనాథ లాహిరీ, భూపేష్ గుప్తా, బైజనాథ్ సింగ్‌లు తమ వ్యక్తిగత హోదాలో మాస్కో వెళ్తున్నారు.

శ్రీ లాహిరి, శ్రీ గుప్తా మాతం వైద్యచికిత్సకు మాస్కో వెళ్తున్నారు. బైజనాథ్‌సింగ్ మాత్రం మూడు వారాల పర్యటనకు వెళ్తున్నారు.

శ్రీ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ కూడా మాస్కో వెళ్తున్నారు. ఆయన వెంట అనారోగ్యంతోఉన్న ఆయన భార్య కూడా వెళ్తారు.

ప్రపంచ శాంతికి ముప్పు తెచ్చే చైనా అహంభావం

"చైనాయే ప్రపంచమనీ" అందునా "నాగరక ప్రపంచమనీ" అనేక శతాబ్దాలుగా చైనీయుల నమ్మకం. వారి దృష్టిలో తక్కినవారంతా అనాగరికులూ, మ్లేచ్ఛులూను.

ఈ "ఔన్నత్య" భావనే తక్కిన దేశాల పట్ల చైనా అనుసరిస్తూ వచ్చిన విధానాలకు ప్రాతిపదిక. తమ చుట్టుప్రక్కల దేశాలలోని "అనాగరికులను" జయించి వారిని చైనీయులుగా మార్చాలన్నది గత మూడు వేల సంవత్సరాలుగా చైనా విస్తరణ విధాన సూత్రం. ఒకసారి నాగరికులుగా మార్చబడిన వారిని తిరిగి అనాగరికులు కానివ్వరాదు. అంటే చైనా ఏ ప్రాంతాన్నైనా జయిస్తే, ఆ ప్రాంతం అలా చైనాకు సర్వదా బాటుగా వుండవలసిందే. ఒకవేళ అది చెయ్యి జారిపోతే, అవకాశం దొరికినదే తడవుగా దానిని తిరిగికబళించాలి.

ఈ వారసత్వాన్ని బట్టే చైనా ప్రస్తుత దృక్పథమూ, విదేశాలతో దాని సంబంధాల తీరూ నిర్ణయించబడ్డాయి. సాంస్కృతిక, రాజకీయ రంగాలలో ఆగ్నేయాసియాలో చైనాకే పెత్తనం వుండాలన్న తృష్ణకు నేటి చైనా ప్రభుత్వం బానిస అయింది. ప్రాచీన ఖ్యాతిని ఆర్జించాలనీ. తమ పూర్వీకులుకలలుగన్న సామ్రాజ్యాన్ని నిర్మించుకోవాలనీ ప్రస్తుత చైనా పాలకుల తహతహ.

సామ్రాజ్య విస్తరణ కాంక్ష

సామ్రాజ్య విస్తరణ కాంక్ష చైనా పాలకులకు హఠాత్తుగా పుట్టుకొచ్చింది కాదు. తరతరాలుగా, చైనీయులలో జీతియుకు పోయినదే ఆ తత్వం. ఒకప్పుడు చైనా సామ్రాజ్యంలో భాగాలుగా వున్న ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసి వారిని తమకు బంటులుగా చేస్తేనే గాని వారికి నిద్రపట్టదు.

చైనా ప్రత్యక్ష పాలన క్రింద వున్న ప్రాంతాలకు తోడు, కప్పాలు చెల్లించే కొరియా, బర్మా రాజ్యాలూ, ఇండోచైనా, ఇండోనీషియాలలోని కొన్ని ప్రాంతాలూ, కూడా వున్నాయి. నేపాలు, తాయిలాండులు కూడా ఒకప్పుడు తమవే అని చైనా అంది. కొరియా, అన్నంలుతప్ప తక్కిన వన్నీ స్వతంత్ర రాజ్యాలే. ఆ రాజ్యాల ఆంతరంగిక వ్యవహారాలలో చైనా జోక్యం కలుగ జేసుకునేది కాదు. వాటిలో కొన్ని చైనాను పెద్ద పొరుగు దేశంగా గుర్తించాయి మరికొన్ని రాజ్యాలు చైనాకు నామ మాత్రంగా లొంగి వుండేవి.

అందువల్ల ఒకప్పుడు చైనా అధికారం క్రింద వున్న ప్రాంతాలన్నిటినీ తిరిగి సంపాదించడానికి ప్రస్తుత చైనా ప్రభుత్వం తహ తహ లాడుతోంది. ఏ ప్రాంతమైనా ఒకప్పుడు చైనాలో భాగం గా వుం టే. అ ది స ర్వ దా చైనాలో అంతర్భాగమే అన్నది వారి సిద్ధాంతం. ఒకవేళ ఆ ప్రాంతం చైనా చేతుల్లోంచి జారితే, అది "శాస్త్రీయ మూ, అక్రమమూ, అన్యాయ మూను?

చైనీయులకు పాశ్చాత్య దేశాలంటే మహాద్వేషం, వారిదృష్టిలో పాశ్చాత్యులంత "అనాగరికులు" అసలు ప్రపంచములో లేనేలేరు. ఈనాటికీ వారి యీ అభిప్రాయం మారలేదు.

చైనా ప్రభుత్వ లక్ష్యాలు

నేటి చైనా ప్రభుత్వ విదేశాంగ విధాన ప్రధాన లక్ష్యాలలో మొదటిది తమ రాజకీయ, సాంస్కృతిక ప్రాముఖ్యాన్ని పెంపొందించుకుని, ప్రపంచ నాయకత్వాన్ని ముఖ్యంగా ఆసియా నాయకత్వాన్ని సాధించడం. అందుకే చైనా అప్పుడప్పుడు తనకుతానై ఆసియా దేశాల ప్రతినిధిగా కబుర్లు చెబుతూ వుంటుంది. రెండవ లక్ష్యం, శక్తిమంతమైన పెద్ద సైన్యాన్ని సమకూర్చుకుని, పారిశ్రామికంగా అభివృద్ధిచెంది ప్రపంచంలో అగ్ర రాజ్యాలలో ఒకటిగా చెలామణీ అవడం. హింసాయుత కమ్యూనిస్టు విప్లవ భావాలను ప్రచారంచేసి తన ప్రాభవాన్ని విస్తృతపరచుకోవడం మూడో లక్ష్యం. చైనా ప్రభుత్వానికి తటస్థ విధానంలో నమ్మకంలేదు. "తటస్థ విధానం ఒక మోసపు ఎత్తు" అని, "మధ్యేమార్గమంటూ లేనేలే"దని మావో 1949 లో ప్రవచించారు.

ఈ లక్ష్యాలను సాధించేందుకూ, గతంలో చైనా సామ్రాజ్యంలో భాగాలుగావుంటూ తరువాత చెయ్యి జారిపోయిన ప్రాంతాలను తిరిగి కబళించేందుకూ ప్రస్తుత చైనా ప్రభుత్వం ఆది నుంచీ ప్రయత్నిస్తూనే వుంది. గతంలో చైనా అధీనంలో వున్న మంచూరియా, సింకియాంగ్, టిబెట్‌లలోనవ చైనా తన అధికారాన్ని తిరిగి సాపించుకుంది. గతంలో చైనాకు కప్పాలుకట్టే రాజ్యాలైన కొరియా, వియత్‌నామ్‌లలో తమ ప్రభావాన్ని విస్తృతం చేసుకుంది. ప్రాచ్యదేశాలలో బలవత్తమమైన దేశంగా చైనా తన పూర్వ ప్రతిష్ఠను పునరుద్ధరించుకునేందుకు సర్వ ప్రయత్నాలూ చేస్తోంది.

శ్రీ ఎన్. ఆర్ నయ్యర్

సంప్రదాయ సిద్ధమైన చైనా విధానానికి అనుగుణంగా కంబోడియా, లావోస్, తాయ్‌లాండ్, మలయా వంటి దూరదేశాలతో నేటి చైనా ప్రభుత్వ సంబంధాలు భిన్నంగా వున్నాయి. ఆ దేశాలు యితర పెద్ద రాజ్యాల ప్రభావం క్రిందికి రాకుండా వుండడమే యిప్పుడు చాలా ముఖ్యం. పెద్ద రాజ్యాలు అండలేకుండా అవి ఆలాగే వుండిపోతే ఎప్పుడో ఒకప్పుడు అవి ఏదో సాధనం ద్వారా తన రాజకీయ ప్రభావం క్రిందికి రాగలవని చైనా నమ్మకం.

భారతదేశం స్వతంత్రతను నిలబడడం ఆసియా రాజకీయాలలో నూతనాధ్యాయం. పంచశీల సూత్రాల ప్రాతిపదికపై సహజీవన విధానాన్ని అనుసరిస్తానని కొన్ని సంవత్సరాలు చైనాలోని కొత్త పాలక వ్యవస్థ చెబుతూ వచ్చింది. లాభదాయక మయితేనూ, లేదా అనివార్యమైతేనూ తప్ప, పరిష్కారాలకు అంగీకరించదని ఇతర దేశాలపట్ల చైనా అనుసరించిన విధానాలు వెల్లడిచేశాయి. సంప్రదాయ సిద్ధంగా వస్తున్న సంబంధాలనూ చైనా పాటించదు. ఒప్పందాలను గౌరవించదు. ఇతర దేశాలలో సాంఘిక, ఆర్థిక రాజకీయ రంగాలలో తన ప్రభావాన్ని పెంపొందించేందుకు చైనా సర్వ విధాలా ప్రయత్నాలు సాగిస్తూ వుంటుంది.

టిబెట్‌ను చైనా ఆక్రమించిన తర్వాత భారత దేశంతో చైనా సరిహద్దు సమస్య ప్రాముఖ్యంలోకి వచ్చింది. సంప్రదాయసిద్ధమైనట్టీ, న్యాయశాస్త్ర సమ్మతమైనట్టీ అంతర్జాతీయ సరిహద్దు రేఖను సమ్మతించటానికి చైనా నిరాకరించింది. క్రిందటి సంవత్సరం అక్టోబరులో చైనా నిష్కారణంగా దురాక్రమణ జరపటంతో భారత దేశంతో శాంతియుత సహజీవనం ఇని చెప్పబడే కాలం పరిసమాప్తమైంది. శాంతియుత సహజీవనమని చైనా చెప్పే మాటలలో యితర దేశాలకు యిక ఏం నమ్మకముంటుంది?

విదేశాలలోని చైనీయులను చైనా ప్రభుత్వం ఎప్పుడూ తమతో రక్త సంబంధంకల వారుగానూ, సాంస్కృతిక సంబంధాలు గలవారుగానూ ఎంచుతుంది. విదేశాలలోని ఈ చైనీయులు ఆగ్నేయ ఆసియా దేశాలలో ఆర్థిక విభాగంలో ప్రముఖ పాత్రను నిర్వహించారు. కొన్ని సందర్భాలలో వీరిని అన్యులుగా ఎంచటం జరిగింది. విదేశాలలోని అల్పసంఖ్యాకులైన చైనీయులకు తాను రక్షకుడుగా చైనా ప్రభుత్వం ఎప్పుడూ భావిస్తుంది. "విదేశాలలో మా దేశస్థులకు ఎట్టి అన్యాయం జరిగినా, లేదా ఏ అవమానం జరిగినా మేము సహించము" అని చైనా అధికారి ఒకరు అన్నారు. విదేశాలలోని చైనీయులు చైనా ప్రభుత్వానికి చేతిలోని పరికరంగా ఉపయోగపడ్డారు. కారణల, చాలా సందర్భాలలో వారు చైనా దురాక్రమణ విధానాలకు విదేశాలలోని కాపలా కేంద్రాలుగా తయారయ్యారు.

అమెరికాతో చైనా సంబంధాలు వాటిమధ్యరక్షణలేని సుదీర్ఘ పసిఫిక్ తీరమందున్న భావాన్ని ఆధారం చేసుకొనే నిర్ణయించబడతాయి. ఉత్తరాన రష్యా మించి బలంగల దేశమైనప్పటికీ అనుభవంలో పశ్చిమ పసిఫిక్ అమెరికా సంయుక్త రాష్ట్రాల అజమాయిషీకిందే వుంది. అటు రష్యాయిటు అమెరికా రెంటితోను చైనా, తగాదా పెట్టుకోలేదు కాబట్టి రష్యా దగ్గరకు చేరి చైనా, అమెరికాను, ముఖ్యంగా తైవాన్‌లో ఛాంగ్‌కైషేక్‌కు అమెరికా మద్దతు యివ్వటం మూలముగా) తన ప్రధానశత్రువుగా పరిగణించింది.

చైనా-రష్యాల మధ్య మనస్పర్ధలు వున్నాయని ఒప్పుకోకతప్పదు. అయితే అవి ఆదర్శాలకు సంబంధించిన విషయాలలో ఎక్కువగా వున్నాయి. కానీ పెద్దపెద్ద భూభాగాలను గురించి గూడా రష్యాతో వివాదం వున్నట్టు చైనా చాలాసార్లు చెప్పింది. రష్యా మితంగా ప్రవర్తిస్తూ కొన్ని సందర్భాలలో సహకరించకపోయినప్పటికీ గూడా యింకా ఆ దేశమే చైనాకు స్నేహితురాలు. అమెరికా విరోధి రష్యా-చైనాలమధ్య ఆదర్శాల విషయంలో యిటీవల వచ్చిన విభేదాలకు కారణం ఆ దర్శాలలోని వ్యత్యాసాలు ఒక్కటేకాదనీ ఆసియాలోను, ఆఫ్రికాలోను కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు రష్యాకన్న తన ప్రాభవం క్రిందకు రావాలని చైనా కోరటం గూడా కారణమనీ చెప్పాలి.

ప్రపంచంలోని యితర దేశాలతో చైనా సంబంధాలు 1941 లో మావో చెప్పినట్లు సమయానుకూలంగా వుంటాయి. "దండయాత్ర జరుపటానికిగాను రక్షించుకోటం, ముందుకు పురోగమించడానికిగాను వెనక్కు ఉపసంహరించుకోట, ముందు వరుసలోని స్థానంపై దండయాత్ర జరపజరపటానికిగాను పార్శ్వాలలోని స్థానాలపై దండెత్తటం, సరాసరిన వెళ్ళటానికి ముందు వంకర టింకరగా వేళ్ళటం-ఒక సంఘటన విషయంలో ముందుకు పురోగమించటంలో తప్పని సరిగా అనుసరించవలసిన విధానం యిది: అది ఆయన అన్నాడు. ఆ విధముగా తాను చేసుకునే ఒప్పందాలను చైనా నిశ్చయంగా పాటిస్తుందని అనుకోటానికి వీలులేదు. చైనా నడకలు ప్రతిదానిలో అంతరార్థం ఏదో వుంటుంది.

చైనాలో యిప్పుడు కొత్త వ్యవస్థ అధికారంలోకి వచ్చినప్పటికీ ఆ దేశానికి విదేశ సంబంధాలలో సుదీర్ఘ సంప్రదాయాలు గలవు. శత్రువులలో విభేదాలను కలిగించి తనకు లొంగిన వారిని సంతృప్తిపరుస్తూ వున్నాయి. వ్యతిరేకించినవారిని. బలహీనులను అణిచేస్తూ పూర్వం ఈదేశం తన భద్రతను కాపాడుతుంది. చైనా సుదీర్ఘ చరిత్రలో ఆదేశానికి స్నేహితులంటూ ఎవరూలేరు. అందరికన్న తానుగొప్ప అని ఆ దేశం భావించటమే దానికి కారణం.

నన్ను ముట్టుకోకు నా మాలకాకి అని ఒంటరిగా వుండటం యితరులకన్న గొప్పవారమని భావించటమన్న ఈ సంప్రదాయం ప్రపంచశాంతికే ముప్పు తేగలదు. ఇతరులకు సందివ్వరాదన్న విధానంగల మావోవంటి వ్యక్తి దీన్ని నిర్వహిస్తున్నప్పుడు ఈప్రమాదం మరీ అధికం. "శత్రువు పురోగమిస్తూంటే మేము తిరోగమిస్తాము" శత్రువు గట్టిగా స్థానం యేర్పరచుకుంటే మేము అతన్ని కలవరపరుస్తాము; శత్రువు అలసివుంటే మేము దండయాత్ర జరుపుతాము, శత్రువు తిరోగమిస్తుంటే మేము వెంబడిస్తాము అని ఆయన తన విధానాన్ని గురించి చెప్పాడు. (ఆకాశవాణి సౌజన్యంతో)

ఇండియా వ్యవసాయ పథకాలకు 5వేల పౌన్లు

ఆక్స్‌ఫర్డ్ క్షామబాధితుల సహాయ సంఘం విరాళం

న్యూఢిల్లీ, జూన్ 25

భారతదేశంలో వ్యవసాయ పథకాలకు పౌ 5,000 విరాళంగా ఇస్తున్నానని ఆక్స్‌ఫర్డ్ క్షామబాధితుల సహాయ సంఘం జూన్ 14న ప్రకటించినది. కాట్మాండులోని వ్యవసాయ సంస్థకు లభించుతుంది ఈ సహాయం అయిదుసంవత్సరాలలో. మొదటి సంవత్సరం పౌ 2,030 లు ఇస్తారు-మొత్తం పౌ 4,805లు ఇస్తారు. కాట్మాండులోని అడవుల పెంపకం, సెటిల్మెంట్ పథకములకు ఇప్పటికే యీసంఘం నుంచి సహాయం లభించుతున్నది. ఇప్పుడు లభించే సహాయంలో అయిదు గ్రామాలను రూపొందించుతారు ఆప్రాంతంలో భూములులేని పేదలకు ఆవాస సౌకర్యములను ఏర్పాటుచేసే పథకంలో భాగంగా యీ అడవులూ, తోటల పెంపకం జరుగుతున్నది. పది తోటలను రూపొందించుతారు. .....

ఆస్పత్రులలో తేలికతరహా నీళ్ళ కొళాయిలు

న్యూఢిల్లీ, జూన్ 25

ఆస్పత్రులలోని వార్డులకూ, శస్త్రచికిత్సా మందిరములకూ ఉపయోగపడే నీటి కొళాయిలను లండనులో ఒక సంస్థప్రత్యేకముగా తయారుచేసినది, సులభంగా చెడిపోనట్టి గట్టిరకం ప్లాస్టిక్‌తో తయారైన కొళాయిలివి, సులభంగా బొత్తాముని తిప్పవచ్చు. గొట్టాపై భాగమంతానున్నగా ఉంటుంది. రోగులు సులభముగా వాడుకొనవచ్చు.

రాజధానిలో జర్మన్ చిత్రకళా ప్రదర్శనం

ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమి ఈ నెల 24వ నేటి మొదలు 30వ తేదివరకూ ఆంధ్ర సారస్వత పరిషత్ (బొగ్గులకుంట, లిబర్టీరోడ్డు) లో ఐదుగురు మార్పు జర్మన్ సమకాలిక కళాకారుల చిత్రకళా ప్రదర్శన ఏర్పాటు చేసింది. ఈ చిత్రకారులు వరుసగా ప్రొఫెసర్ ఫ్రిజ్ డాహెన్, ప్రొఫెసర్ హాన్స్‌దోరిష్టర్, ప్రొఫెసర్ లీగ్రడిగ్, హెర్బర్టు టపోల్‌స్కి, మార్గరెట్ వోస్లర్. వారిలో లీగ్రడిగ్, మార్గరెట్ వోస్లర్‌లు మహిళలు.

ఈ చిత్రకళా ప్రదర్శనంలో మొత్తం అరవై అయిదు కళాఖండాలు వున్నాయి. ఈ చిత్రాలన్నీ ఆధునిక చిత్రకళా ప్రక్రియలలో ఒకటైన గ్రాఫిక్ పద్ధతిలో చిత్రి చితీసిన ముద్రలు (ప్రింట్స్)-మొదటిసారి ఢిల్లీలో ఆల్ ఇండియా ఫైన్ ఆర్ట్సు అండ్ క్రాఫ్ట్స్ సొసైటీవారిచే సౌందరిగిన ఈప్రదర్శనం వరుసగా అమృతసర్ జయపూర్, చండీఘర్, గ్వాలియర్‌లలో ప్రదర్శితమై ఈ నాడు మన రాజధాని హైద్రాబాదు నగరానికి వచ్చింది. మన భారతదేశంలోని జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్ వాణిజ్య ప్రతినిధివర్గం వారి సహకారంతో ఆల్ ఇండియా ఫైన్ ఆర్ట్సు అండ్ క్రాఫ్ట్ సొసైటీవారు దీనిని నిర్వహిస్తున్నారు.

చిత్రకారులు-చిత్రాలు

ప్రొఫెసర్ ఫ్రిజ్ డాహెన్: వారి ప్రస్తుత వయస్సు 55 సంవత్సరాలు. కొంతకాలం డ్రాయింగు, పెయింటింగు స్కూలు నడిపారు. కొంతకాలం స్టేజిడైనర్‌గా, ఫ్రీలాన్స్ ఆర్టిస్టుగాను కూడా వున్నారు. ప్రస్తుతం బెర్లిన్ (వైస్సెన్సీ)లో కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్సు అండ్ అప్లయిడ్ ఆర్ట్సుకి డైరెక్టరుగా వున్నారు. ఈ ప్రదర్శనంలో పదాలుగు చిత్రాలు ఎక్కువగా రంగులవి ప్రదర్శితమవుతున్నాయి. వారి చిత్రాలలోని ప్రక్రియలలో కొంత క్లిష్టత గోచరిస్తుంది. కనక వారి చిత్రాలు పూర్తిగా అర్థం చేసుకోవడానికి వ్యవధి అవసరం. వీరు "ఎచ్చింగ్ వర్క్" (అచ్చుపోత) తో వేసిన చిత్రాలు దృశ్యాల్ని అనుభవాలుగా, అనుభూతులుగా చిత్రిస్తాయి. ఈ చిత్రాలలో "స్కూల్ ఎమాంగ్ కాంక్రీట్ డెబ్రిస్ (చిత్రం నెం. 8) పోర్టుగైట్ ఆఫ్ యాన్ వోల్డు పోర్మన్ (చిత్రం. నెం. 6) ముఖ్యమైనవి. వారు క్రొత్త పుంతలు తొక్కాలని, ప్రత్యేక విధానాలు కని పెట్టాలని సతతం ప్రయత్నిస్తారు.

ప్రొఫెసర్ హాన్స్ దోరిష్టర్: వయస్సు అరవై సంవత్సరాలు. తాము విద్యాభ్యాసం చేసిన డ్రెస్డన్‌లోనే స్థిరపడ్డారు. గ్రాఫిక్ ప్రక్రియలోనే తన అశేష కృషిని పరిమితం చేసి అద్వితీయుడని పేరుగాంచాడు. కొన్నాళ్లు తైలవర్ణ చిత్రాలు వేసి మంచి ఫలితాలు సాధించినా తెలుపు నలుపులు తప్ప మరే రంగులూ లేని ప్రక్రియకే తన కళా హృదయాన్ని అర్పించాడు. ఈనాడు లితోగ్రఫిలో ఆయన ప్రపంచ విఖ్యాతి గడించాడు. అయినా ఆయనెపుడూ పరమార్థంలేని చిత్రాలు గీయడు. పరిణతి పొందిన తన భావ ప్రదర్శనా చాతుర్యమును "మానవతని ఉన్నతంగా, ఉత్కృష్టంగా" చూపించడంలోనే వినియోగిస్తారు. "కలిసిమెలిసే ప్రజలూ, పరిణత, ప్రేమ, సుహృద్భావాలు, చక్రభ్రమణాలు యివే సాకళాత్మకి ప్రాథమిక ఇతి వృత్తాలు" అని రిస్టర్ అంటాడు. వీరు స్త్రీని, శిశువును, పుపాసించే విధం చూడవలసిందేగాని వర్ణించలేం. మానవత్వానికే సన్నిహితమైన అందం, హృదాతనం వుండే వారి చిత్రాలు అన్ని దేశాల ప్రజలకు తమ సందేశాన్ని అందించగలవు.

ప్రొఫెసర్ లీగ్రడిగ్: రిస్టర్ వలెనే గ్రడిగ్ డ్రెస్డిన్‌లో జన్మించి అక్కడే స్థిరపడిన చిత్రకారిణి. అనేక బహుమతులు గడించింది. ఈ మె ఇతివృత్తాలు రెండు ప్రపంచ మహాసంగ్రామాలు జర్మన్ ప్రజల హావభావాలపై కలిగించిన ప్రభావాన్ని వ్యక్తీకరిస్తాయి. అణుబాంబుల కఠోరశక్తులకి బలిమైన అమాయక జీవులు, మరొక యిద్దరూ "వద్దు దేవుడా" అని ఎలుగెత్తి ప్రార్థించడం చూస్తాము. (32వ. చిత్రం. "నో!") ఈ చిత్రంలో నగ్నంగా ఒక శిశువు సుడులువిచ్చిన అణుధూళిలో ధరణినంటిపెట్టుకు కనిపిస్తుంది. ఏడేళ్ళక్రితం చిత్రించినదేఐనా ఈ చిత్రం సందేశంలో శక్తి ఏమాత్రం సన్నగిల్లలేదు. మానవులు అణ్వస్త్రాల పోటీ మానవంతవరకూ అంతేనేమో! ఇటువంటిదే మరోచిత్రంలో మానవుడు "శాంతి, స్వేచ్ఛ, న్యాయం"లని సాధించడమే వాస్తవ్యయం అన్నట్లు మృత్యువు సన్నిధిలో శవదహనం చేస్తూంటాడు. ఈమెచిత్రాలు భావ వ్యక్తీకరణకే మిక్కిలిప్రాముఖ్యమునిస్తాయి.

హెర్బర్టు టపోల్‌స్కి: వయస్సు 67 సంవత్సరాలు. ఈచిత్రకారులందరిలోకి పెద్దవాడు "వుడ్ కట్స్" విల్కింగ్" వారి పద్ధతులు. గ్రడిగు చిత్రాలలోని ఆవేశ, ఆదుర్దా యితనిలో లేవు. చల్లని సముద్ర తీరాలు. తెర్తవాళ్లు, చేపలపేటలు వీరికి యిష్టమైన దృశ్యాలు. వీరిచిత్రాలు మొదట చూసినప్పుడు ఒక గొప్ప నాటకం ప్రారంభమవడానికి ముందు తెరతీసినప్పటి అనుభూతి కలుగును. వీరి శైలి చక్కగా పొందిక పరిచిన రేఖలలో తెలుపు నలుపుల సమ్మేళనాలతో ఏదో అద్భుతం జరగబోతోందనుమా అన్నట్లు ఉత్సుకత స్ఫురింపజేస్తాయి. ఈయన చిత్రాలలో మనిషి కంటే మనిషిని ప్రభోధించే ప్రకృతికే స్థానం ఎక్కువ.

మార్గరెట్ వోస్లర్: ఈమె చిత్రకారులలో రెండవ మహిళ. వయస్సు 36 సంవత్సరాలు. అందికంటే చిన్న. ఆటలూ, సంబరాలూ, తీర్థాలూ, ముచ్చటలూ మొదలైన సరదా విషయాలే ఈమె ఎక్కువగా అభిలషించే ఇతివృత్తాలు. అయితే నరజాతి మరపని హిట్లర్ ఘాతుక పరిపాలనని యూదుజాతిని బలిగొన్న అతని కఠోర కృత్యాన్ని ఈమె "పోగ్రోం" (చిత్రం నెం.56)లో చిత్రిస్తుంది. నానాజాతుల మానవులు కలిసిమెలిసి శాంతి సమృద్ధాలతో జీవించడాన్ని "ప్లేయింగు చిల్డ్రిన్" (64వ నెం.చిత్రం)లో సూచిస్తుంది. ఈమె చిత్రాలలో పేర్కొనదగినవి మరికొండు "గోయింగు ఫర్ ఎ వాక్ (నెం.61) "లాండు రిఫాం" (నెం. 58).

ఈచిత్రకళా ప్రదర్శనం మన రాజధానిలో ఆంధ్ర సారస్వత పరిషత్తు భవనంలో జూన్ 24 వ తేది మొదలు జూన్ 30వ తేదివరకు జరుగుతున్నది. ప్రతి సాయంత్రము నాలుగు గంటలు మొదలు 8 గంటల వరకు ప్రజలకి ఉచిత ప్రవేశంతో ప్రదర్శింపబడుతున్న ఈజర్మన్ కళాకారుల చిత్రకళా ప్రదర్శనం కళాభిమానులకి అపూర్వావకాశం. ఈసందర్భంలో ప్రపంచంలో గ్రాఫిక్ చిత్రకళా సంవిధానంలో జర్మనీదేశం అగ్రశ్రేణిలో వుందని గమనించాలి.

—శిష్టా జగన్నాథం

గోవిందరావుపేట మాధ్యమిక పాఠశాల నూతన భవనం

గోవిందరావుపేట, జూన్ 24

వరంగల్ జిల్లా గోవిందరావుపేట మాధ్యమిక పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవము 18జూన్ జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ పింగిళి ధర్మారెడ్డిచే జరుపబడినది జిల్లాపరిషత్ అసిస్టెంటు యింజినీయర్ శ్రీ శ్రీరాములు, ములుగు సమితి అధ్యక్షులు శ్రీ ముసినేపల్లి కృష్ణ సమితి విద్యాశాఖాధికారి శ్రీ వెంకటస్వామి. సోషల్ ఎడ్యుకేషన్ విస్తరణాధికారి శ్రీ కనకయ్యార్యులు, చలవాయి, పసర, ములుగు, వగైరా ప్రదేశముల పాఠశాలల ఉపాధ్యాయులు యితర ప్రముఖులు అనేకులు విచ్చేసినారు.

గోవిందరావుపేట విద్యార్థి సంరక్షక సంఘాధ్యక్షులు శ్రీ తుమ్మల సుబ్బారావు అధ్యక్షత వహించారు. పంచాయితీ బోర్డు అధ్యక్షులు శ్రీ చెరుకూరి వెంకటరత్నం, సభ్యులు భవన నిర్మాణ ప్రతినిధులు శ్రీ కొల్లి రాజు కోటయ్య వేదిక నలంకరించారు.

సంరక్షక సంఘపక్షమున శ్రీ యల్లా ప్రగడ కృష్ణమూర్తి జిల్లా పరిషత్ అధ్యక్షులకు సన్మాన పత్రము సమర్పించారు. అసిస్టెంటు యింజనీయరుని నిర్మాత శ్రీ కొల్లిరామ కోటయ్యను పూలమాలలతో సత్కరించారు. ఈ మాధ్యమిక పాఠశాల ఉన్నత పాఠశాలగా తయారు చేసుకొనుటలో గ్రామస్థుల శ్రద్ధ హెచ్చుగా ఉండవలెనని ఆయనకోరారు.

8వ తరగతికి శ్రీ యం. కృష్ణ (ఎం. ఎల్. ఏ)చే ప్రారంభోత్సవము చేయబడినది.

సంరక్షక సంఘాధ్యక్షులు శ్రీ తుమ్మల సుబ్బారావు కృతజ్ఞతతో సమావేశము ముగించబడెను.

బ్రిటన్‌లోని ఆస్టిన్ మోటర్ కంపెనీవారు తయారుచేసిన శకటాలను ఈమధ్య బర్మింగ్ హాంలోని లాంగ్ బ్రిడ్జ్ ఫ్యాక్టరీలో జరిగిన ఐదవ వార్షిక వాణిజ్య ప్రదర్శనంలో ప్రదర్శించారు. ట్రాఫిక్ సమస్యకు ఇదొక పరిష్కారమార్గమని భావించబడుతున్నది.

వాషింగ్టన్, ఫిలడెల్ఫియా నగరాలు

వాషింగ్టన్ నగరం అమెరికాదేశానికి రాజధాని. ఇది అమెరికా తూర్పు కోస్తాలో పోటామెక్ నదీ తీరాన ఉన్నది. విశాలమైన వీధులతోను, వీధుల కిరువైపుల బారులు తీరిఉండే చెట్ల పంక్తులతోను చూడముచ్చటగొల్పుతుంటుంది. ఫెడరల్ (కేంద్ర) ప్రభుత్వం కాంగ్రెసు (పార్లమెంటు) ప్రధాన్యాయస్థానం (సుప్రీంకోర్టు) ఇక్కడనే ఉన్నవి. అమెరికా జాతీయ జీవనానికి ఇది కేంద్రం. ప్రపంచ ముఖ్య కేంద్రాలలో ఒకటి.

వాషింగ్టన్ నగర చరిత్ర 1790లో ప్రారంభమైంది. తొలి వలసల కాంగ్రెసు ఆసంవత్సరం దేశానికి కొత్త రాజధాని నగర నిర్మాణానికి ఒక స్థలాన్ని ఎన్నిక చేసింది. ఈస్థలం పొటామెక్ నదీ తీరాన పది చదరపుమైళ్ళ నలుచదర ప్రదేశం.

జార్జి వాషింగ్టన్ అప్పుడు పియర్ ఎల్ ఎన్‌ఫెంట్ అనే ఫ్రెంచి ఇంజనీరుని ఈనగర నిర్మాణానికి రూపకల్పన చేయవలసిందిగా కోరారు. ఈఇంజనీరు విప్లవ సమరంలో పాల్గొన్న యోధుడు.

ఆనాడు ఆ ఇంజనీరు 100అడుగుల వెడల్పు వీధులు ఏర్పాటు చేస్తుంటే చూచినవారు నవ్వటం మొదలుబెట్టారు. కాని ఈనాడు ఏటా 40లక్షల మంది యాత్రికులు ఈనగరానికి వచ్చి పోతున్నారంటే ఆనాటి ఆయన దూరదృష్టి ఎంత గొప్పదో తెలుస్తుంది. నగరంలో సుందర ఉద్యానాలు, చారిత్రక ప్రదేశాలు వృక్ష పంక్తులతో తీర్చిదిద్దినట్టుండే వీధులు నేటి యాత్రికులకు కనుల పండువగా ఉంటున్నవి.

మొత్తంమీద వాషింగ్టన్ నగరంలో ప్రభుత్వ భవనాలన్నిటికీ నవ్య సాంప్రదాయక వాస్తురీతులు అనుసరించబడినవి. ఇటీవల నిర్మించిన ప్రభుత్వ భవనాలను మాత్రం సరళమైన రీతుల్లో ఉపయోగాన్ని బట్టి ఉండేలాగా కట్టారు.

వాషింగ్టన్ నగరంలోని ఉన్నత భవనాలన్నిటిలో కీ కాంగ్రెసు (పార్లమెంటు)భవన గోపురం ఎత్తయినది. అంతకంటే ఎత్తయినది జార్జి వాషింగ్టన్ స్మారకచిహ్నం. ఇది 555 అడుగులఎత్తు ధ్వజం. అమెరికా రాజధాని నగరంలో ముఖ్యమైన భవనాలలో కాంగ్రెసు లైబ్రరీ భవనం ఒకటి. ఈమహాభవనాన్ని రాతితో కట్టారు. దీనిలో కోటీ 10లక్షల పుస్తకాలు, కరపత్రాలు, పెట్టె వీలున్నది. మరొకటి మహానాయకుడు జెఫర్సన్ స్మారక మందిరం. ఇంకొకటి అజ్ఞాత సైనికుని సమాధి. యుద్ధంలో మరణించిన అమెరికన్ వీరుల స్మారక చిహ్నంగా ఈ సమాధిని నిర్మించారు.

ఈప్రభుత్వ కట్టడాలు గాకవిదేశీ సైనిక, రాజకీయ ప్రముఖుల విగ్రహాలు కూడా ఈ నగరంలో కనపడతవి, వీరంతా అమెరికా అభివృద్ధికి ఏదో రూపంలో గొప్పగా దోహదంచేసినవారు. జనరల్ లఫాయేట్ (ఫ్రాన్సు), వాన్‌స్టూబెన్ (జర్మనీ) బొలీవర్ (దక్షిణ అమెరికా) వంటి వారి విగ్రహాలు నగరంలోని పార్కులలో కనుపిస్తుంటవి.

వాషింగ్టన్ నగరంలోని ప్రఖ్యాత నేషనల్ ఆర్టుగ్యాలరీ (జాతీయ కళావస్తు నిక్షేప మందిరం) కూడా ఉన్నది. ఇందులో ప్రపంచ మహా కళాఖండాలెన్నో ఉన్నవి. మరొక మ్యూజియం కార్కరన్ గ్యాలరీ. ఇది 19వ శతాబ్దపు ఫ్రెంచిమోడ్రిక కళా ఖండాల సంపుటం.

ఈనగరంలో జార్జి వాషింగ్టన్ యూనివర్సిటీ జార్జిటౌన్ యూనివర్సిటీ అమెరికన్ యూనివర్సిటీ, మరికొన్ని చిన్నరకం సారస్వత కళాశాలలు ఉన్నవి.

వాషింగ్టన్ నగరానికి 16 మైళ్ళలోఉన్న వర్జీనియాలో జాతీయ మహా దేవాలయ మనదగు మౌంట్ వెర్నాన్ ఉన్నది. దేశపు తొలిప్రెసిడెంటు జార్జి వాషింగ్టన్ నివసించిందీ, మరణానంతరం ఆయనను సమాధి చేసిందీ ఈగృహంలోనే. హుందాగా కనుపించే రెండంతస్థుల వైట్‌హౌస్ ఒక పటవాలు మిట్టమీద ఉన్నది. అక్కడినుంచి పొటామెక్ నది అందంగా కనపడుతుంది. వైట్ హౌస్ చుట్టూ విశాలమైన తోటలు, వృక్ష సముదాయాలు ఉన్నవి.

ఏటా అయిదులక్షల మంది దాకా అమెరికన్లు తమ దేశ ప్రెసిడెంటు అధికార నివాస భవనమగు వైట్‌హౌస్‌ను సందర్శిస్తుంటారు. ప్రముఖ విదేశీ అతిథులు అనేక మంది మౌంట్ వెర్నాన్ కూడా సందర్శించి వస్తుంటారు.

ఇక్కడ యాత్రికులను విశేషంగా ఆకర్షించే మరొక ప్రదేశం సాంప్రదాయక లింకన్ స్మారక మందిరం. అంతర్యుద్ధ కాలంలో ప్రెసిడెంటు అయిన అబ్రహాం లింకన్ స్మారక చిహ్నమిది.

గ్రీకురీతి స్తంభాలతో నిర్మించిన ఈమందిరం చూడ ముచ్చటగా ఉంటుంది. ఇందు ప్రతిష్ఠాపితమై ఉన్న లింకన్ విగ్రహం గంభీరంగా కొట్టవచ్చినట్టు ప్రతివారి దృష్టిని ఆకట్టు కొంటుంది. 1922లో దీని నిర్మాణం జరిగిన తరువాత ఇంతవరక

విద్యారంగంలో టాల్‌స్టాయ్ కృషి

రవీంద్రనాథ్ టాగోర్ లాగానే టాల్‌స్టాయ్ కూడా గొప్ప రచయిత మాత్రమేకాదు, ప్రబోధకుడు కూడాను. విద్యాప్రబోధం విషయంలో ఆయనకు అభిప్రాయాలు ఎప్పటికీ గొప్ప ప్రాముఖ్యాన్ని కలిగివున్నాయి. 1859 లో అయన [illegible] పిల్లలకోసం పాఠశాలను ప్రారంభించారు. వారిలో తాను స్వయంగా బోధిస్తుండేవారు. నూతనమ, అభ్యుదయకరమూ అయిన బోధనాపద్ధతులను ఆయన ప్రవేశపెట్టారు. ఈ పద్ధతులవల్ల విద్యార్థులు కలగలుపువల్ల అవి చాలా చోట్లగుర్తింపబడ్డాయి. ఆకాలపు ప్రముఖవిద్యావేత్తలంతా ఆయనను అభినందించారు.

ఈపాఠశాలను స్థాపించటానికి పూర్వం టాల్‌స్టాయ్ రష్యాలోనూ ఇతర దేశాల్లోనూ విరివిగా పర్యటించి గ్రామీణ పాఠశాలలు ఎలా నడుపబడుతున్నాయో పరిశీలించారు. ఈపర్యటన తర్వాతఆయన గ్రామాల్లోని జీవితానికి, అక్కడ పాఠశాలల్లో నేర్పబడుతున్న విద్యకూ తేడాలేంటో పొంతనా లేదన్నదీ నిర్ణయానికి వచ్చారు. గ్రామీణజీవితంతో సంబంధంలేని పాఠ్యగ్రంథాలు బాలలచేత కంఠస్థం చెయింపబడుతుండేవి. ఆ పాఠాలు బాలలకు రాకపోతే వారిని చావమోదుతుండేవారు.

కొత్తరకం పాఠశాల

విద్యేతరాలనుండి తిరిగివచ్చిన తరువాత టాల్‌స్టాయ్ విద్యాబోధనా కృషిలో మునిగిపోయారు. ఒక పాఠశాలను ప్రారంభించారు. అది కొత్తరకం పాఠశాల. ఉపాధ్యాయుడు విద్యార్థులతోకలసి మెలసి ఉండేవారిలాగే జీవిస్తూవారికి పాఠాలు చెప్పేపాఠశాలది. పాఠాలు కంఠస్థం చేయటంగానీ, పిల్లల్ని కొట్టటంగానీలేవు, బాలలకుచక్కని కథలుచెప్పి వారికి విశాలదృక్పథం ఏర్పడేటట్లు చేయబడేది. ఈవిధంగా విద్యాభ్యాసం ఒక ఆనందకరమైన విషయంగా చేయబడింది.

ఆపాఠశాలతో పనిచేసిన పి. తురజోవు అనే ఒక ఉపాధ్యాయుడు తర్వాత యిలాప్రాశాడు. "పాఠశాలలో యెంతసేపు పనిచేసినా నాకు విసుగనిపించేదేకాదు. ప్రతివారికీ చీకాకు లేకుండా హాయిగా ఉండేది. కాని అంత మాత్రంతో పాఠశాలలో క్రమశిక్ష లేకపోయేదనుకోగూడదు.

టాల్‌స్టాయ్‌మళ్లీ 1860 లో విద్యావిధానాన్ని గురించి సమగ్రముగా పరిశీలించటానికి పశ్చిమ యూరోపియన్ దేశాలకువెళ్లారు. జర్మనీ, ఫ్రాన్స్, బెల్జియం, గ్రేట్ బ్రిటన్, ఇటలీలలో ఆయన పర్యటించారు. కాని ఆయన చాలా నిరాశపడ్డాడు. ఫ్రెంచి, స్విస్, జర్మన్ పాఠశాలల్లో ప్రబలుతున్న అజ్ఞానాన్ని గురించి యెన్నెన్ని గ్రంథాలైనా వ్రాయవచ్చునని ఆయనఅన్నారు.

స్వదేశానికినచ్చాక టాల్‌స్టాయ్ తన పాఠశాలపనిలోమరింతదీక్షతో మునిగిపోయారు. అనేక కొత్త పాఠశాలలను స్థాపించారు. ఆ పాఠశాలల్లో పనిచేయటానికి మాస్కో విశ్వవిద్యాలయ విద్యార్థులనుఆహ్వానించారు.

టాల్‌స్టాయ్ విద్యావిధానాన్ని గురించి తన అభిప్రాయాలనూ, తన పాఠశాలలద్వారా పొందిన అనుభవాలనూ ప్రచలితంచేయటానికి "యాస్నయా పోల్యానా" అనే పేరుతో ఒక పత్రికను ప్రారంభించారు. దానిలోని వ్యాసాలు ఆకాలపు అభ్యుదయవాదులను చాలా మందిని ఆకర్షించాయి.

జారు పరిపాలకుల జోక్యం

1862మే మాసంలో టాల్‌స్టాయ్ ఆనారోగ్య కారణంగా విశ్రాంతి తీసుకోటానికి సమారా రాష్ట్రానికివెళ్ళారు. ఆసమయంలో జారు ప్రభుత్వం పోలీసులు రహస్య ముద్రణా యంత్రం, నిషిద్ధ సారస్వతం ఉన్నాయేమోనని యాస్నయా పోల్యానాను సోదాచేశారు.

ఈవిషయం టాల్‌స్టాయ్ మనస్సుకి చాలా కష్టాన్ని కల్పించింది. రష్యా వదిలి వెళ్ళిపోదామన్నంత కోపం వచ్చింది. రైతు బాలలకు తాను తదుపు నేర్పటం ప్రభుత్వానికి ఇష్టంలేదని అనుకొన్నారు. ఈ సంఘటన తర్వాత పాఠశాలలను మూసివేశారు. పత్రికా ప్రచురణను కూడా ఆపివేసారు ఈసంఘటన ఆయనకు యెంత బాధను కల్పించిందో ఆయన ఒక బందువుకు వ్రాసిన లేఖనుబట్టి తెలుస్తుంది;

"పాఠశాల నాకు యెలాంటిదో దానిని నేను యెలా స్థాపించటం జరిగిందో మీకు బాగా తెలుసును, అదే నాజీవిత సర్వస్వంగా ఉండేది.. ఏపనిలోనైతే నాకు ఆనందం, శాంతి లభించాయో అది పటాపంచలైపోయింది"

ఆతర్వాత గడిచిన ఏడు సంవత్సరాల కాలాన్నీ టాల్‌స్టాయ్ "యుద్ధము—శాంతి" అన్న నవలను వ్రాయటానికి వినియోగించారు. కానిఆనవలను వ్రాస్తున్న కాలంలో కూడా తిరిగి విద్యా బోధనా కృషిలో ప్రవేశించాలని కుతూహలపడుతూ వచ్చారు. 1865లో ఆయన ఒక బంధువుకు యిలా వ్రాశారు,

"ఇంకా నామనసు విద్యాధనా కృషిలో ప్రవేశించాలనే పరవళ్లు తొక్కుతున్నది. మళ్ళీ పిల్లలకు యెప్పుడు చదువు చెప్పగలుగుతానా అని ఆరాటపడుతున్నాను. నేను మళ్ళీ ఒక పాఠశాలను ప్రారంభించి నాకు విద్యాబోధనను గురించి తెలిసిన విషయాలనన్నింటినీ గ్రంథస్థం చేస్తాను!

సోవియట్ ప్రజలు యీనాడు టాల్‌స్టాయ్ విద్యారంగంలో జరిపిన కృషిలోని మంచి విషయాలన్నింటినీ స్వీకరించి వాటిని మరింతగా అభివృద్ధి చేస్తున్నారు.

(-టి. నొవికోవ్)

లేఖాముఖం

వెర్రితలలు వేస్తున్న పాకిస్తాన్ ధోరణి

ఆర్యా!

భారతదేశంపట్ల పాకిస్తాన్ ధోరణి క్రమక్రమేణా వెర్రితలలు వేస్తూవుంది.

ఇటీవల సుక్కూర్ బసూరంగ సభలో పాకిస్తాన్ ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ మాట్లాడుచు "ఇండియా ఆయుధ బలాన్ని రెట్టింపుచేసుకోవడంవల్ల పాకిస్తానుకేకాక యావదాసియా భద్రతకు భంగకరమనీ, ఆఫ్ఘనిస్తాన్ మొదలుకొని ఇండోనీషియావరకు వున్న అన్నిదేశాలపై పెత్తనము చెలాయించాలనేది భారత నాయకుల ఆశయమనీ" ఆయన ఆరోపించారు,

భారత ప్రధానమంత్రియైన నెహ్రూగారు యీ నాటివరకు పాకిస్తాన్ యెడలఎక్కువ గౌరవ మర్యాదలను జూపుచున్నారనుట అతిశయోక్తికాదు.

భారతదేశంనుండి పాకిస్తాన్ విడిపోయినప్పుడు ఆస్తి అప్పుల పంపకంలో పాకిస్తాన్ భారతదేశానికి మూడువందలకోట్ల రూపాయలు ఇవ్వతేలింది. ఈ మూడు వందలకోట్ల రూపాయలు 15 వాయిదాలలో పాకిస్తాన్ భారతదేశానికి చెల్లించాలని నిర్ణయించుకున్నారు. ఈనాటివరకు పాకిస్తాన్ సదరుబాకీని తీర్చలేదు.

కేవలం భారత భూభాగమైన "బెరుబారీ" గ్రామాన్ని పాకిస్తానుకు యిచ్చేందుకు నెహ్రూ పండితుడు మాటయిచ్చిన కారణంగా భారత పార్లమెంటులో యీవిషయమై శాసనంచేసి "బెరుబారీ" గ్రామాన్ని పాకిస్తాన్‌కు భారతదేశం ధారాదత్తంచేసింది.

పాకిస్తాన్‌కు ఏమాత్రము హక్కులేని సిందునదీజలాలను పాకిస్తాన్ అనుభవించుటకు నెహ్రూపండితుని మాటపై పార్లమెంటు ఒప్పుకొని అంగీకరించింది,

సింధు నదీజలాలను పాకిస్తాన్ భూభాగంపై ప్రవహింపజేసుకొనుటకు అవుసరమైన కాల్వలు వగైరా త్రవ్వుకొనుటకు పాకిస్తాన్‌కుభారత ప్రభుత్వము సుమారు 70 లక్షల రూపాయిలవరకుమంజూరుచేసింది.

ఈ విధంగా అనేక రూపాలుగా పాకిస్తాన్ భారతప్రభుత్వంయొక్క సహాయ సంపదలను పొందుతూ భారతదేశంమీదఅనుక్షణం దుష్ప్రచారం చేయుటకు పాకిస్తాన్ అధినేతలుఏమాత్రం వెనుదీయుటలేదు.

భారతదేశ నాయకులు యీ విషయాలను జ్ఞాపకముంచుకొని మునుముందు పాకిస్తాన్‌తో ఎంతవరకు స్నేహంపొసగగలదో ఆలోచించుకొనుట మంచిదని తెలియజేయుచున్నాను,

ఇట్లు
జి. కోటయ్య
(ప్రధాన కార్యదర్శి, ఆంధ్రరాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెస్)

పంపే టెలిగ్రాములు అందని పరిస్థితులు

ఆర్యా!

సికింద్రాబాదు నగరము నుండి గత మేనెల 4వ తేదిన ఉదయము 10-30 లకు భీమవరములో మా బంధువులు అకస్మాత్తుగా రోగగ్రస్తులైనారని తెలిసిన వెంటనే రూ. 12-20 న.పై.లతో పెయిడు టెలిగ్రాము చేసియుంటిని. కాస్తు తేదీ మధ్యాహ్నమును వరకు రిప్లయి రానందున సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీసుకు వెళ్ళి పై విషయమునుగూర్చి ఆఫీసు సూపరింటెండెంటుగారికి మనవి చేయగా "ఆనెలగూర్చి ఎంక్వైరీ లేదు తెలియదు" మని తెలిపియుండిరి. ఈ నెల (జూన్) 16వ తేదీవరకు ఏ విషయము తెలియజేయనందున హైద్రాబాద్ పోస్టు అండ్ టెలిగ్రాఫ్ డిపార్టుమెంటు డైరెక్టరుగారికి పై విషయమును గూర్చి మనవి చేసితిమి. ఆయనగారు కూడా ఇంతవరకు ఏ సమాధానమునుగూడా యీయలేదు. ఆఫీసులకు టెలిగ్రాము విషయమును గూర్చి తిరిగితిరిగి విసుగెత్తి ఈలోగా మా బంధువుల దగ్గరకు 6 న.పై.ల పోస్టుకార్డు వ్రాసి టెలిగ్రాము విషయము అడిగితిమి, వారు మాకే టెలిగ్రాము అందలేదనీ, ఆ విషయము మాకేమియు తెలియదనీ ఉత్తరములు వ్రాసియుండిరికావున ప్రభుత్వాధికారులు పై విషయముపై శ్రద్ధ వహించి తపాలా ఆఫీసులలో జరుగు అవకతవకలను పునః పరిశీలించి మా బోటి బీద ప్రజానీకకు దుబారా ఖర్చును తగ్గించి, టెలిగ్రాము విషయము విశదపరచగలరని కోరుతున్నాను.

ఇట్లు
డి. రామారావు.
(శ్రీ రామా పనర్ ప్రెస్
సికింద్రాబాద్.

నేతా కో ఆపరేటివ్ స్పిన్నింగ్‌మిల్లు వ్యవహారములు

ఆర్యా!

నేతా కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు హైదరాబాదు పర్వడటముతో చేనేత కార్మికులు ఎంతో సంతోషించియుండిరి. తమ సమస్యలు ముఖ్యముగా నూలు సరఫరా విషయములో పరిష్కారం పర్వడినదని భావించిరి. కాని పోను పోను పరిస్థితులు అయోమయముగానేతయారైనట్లు అగుపడుచున్నవి. ఈమధ్యనే పరిశ్రమలశాఖామాత్యులు నేతమిల్లు తీవ్రనష్టమునకు గురియైనట్లు సెలవిచ్చి యున్నారు. ఈనష్టములు ఎందుకుకలిగినవి? దానికి బాధ్యులెవరు? ఈ నష్టము వాటిల్లకుండుటకు ప్రభుత్వము తీసుకొన్నచర్యలేమైనా యున్నవా? ప్రభుత్వసహకార లోపమేమైనా యున్నదా? లేక ఈనష్టం మిల్ అధికారుల అసమర్థతవలన కలిగినదా? ప్రభుత్వము యింతవరకు యిచ్చిన ధనసహాయ వినియోగము సక్రమముగా జరిగినదా? ఈ విషయములు ప్రభుత్వం ఎందుకు కూలంకషముగా పరిశీలించి అవసర చర్యలకు పూనుకొనదు? వేద చేనేత వారి వాటా ధనం కూడా యిందులోయున్నది. పాపం వారి ఆశలు అడియాసలగుట అటుంచి వారి వాటాధన రూపములో ఇచ్చినడబ్బుకు కూడా తగిన పరిరక్షణ ఉండునట్లు చూచుట ఎంతేని యవసరం.

మిల్లు మేనేజిమెంటు వారు కూడా ఏదో తీవ్రనష్టములు, నేతా మిల్లుకు వాటిల్లినట్లు ప్రకటిస్తూనే యున్నారు. బాధ్యతగల వ్యవస్థల ద్వారాకూడా ఈమిల్లుగోజురోజుకు లోతునకుపోయినట్లు తెలియజేయబడుచున్నది. అయితే మరి మేనేజిమెంటువారు యింతవరకు ఈవిషయములో ఎంతవరకు చర్యతీసుకొన్నారో తెలియదు. నేతమిల్లు బోర్డు వ్యవహారం కూడా విచిత్రముగానున్నది. దినగండ రూపంలో సాగుతున్నట్లు తెలియుచున్నది. ఒక సక్రమమైనఅనుభవముగల వారితో కూడిన ప్రభుత్వ మరియు చేనేత వారి విశ్వాసమును చూరగొనిన ప్రతినిధులతో వెంటనే నూతన బోర్డునువేసి ప్రభుత్వము సత్వరం గట్టిచర్య తీసుకొనుటకు ఎందుకు పూనుకోనరాదో అగోచరముగా యున్నది. ఇప్పటికైనా ఈవిషయములో ప్రభుత్వము తక్షణచర్య తీసుకొనగలదని ఆశిస్తున్నాను.

ఇట్లు
మసురం నర్సయ్య
(ఉపాధ్యక్షులు, తెలంగాణా ప్రాంతీయ చేనేత కాంగ్రెస్
హైదరాబాదు)

కామన్‌వెల్త్ రేడియో

ప్రధాన కేంద్రం

కామన్‌వెల్త్ రేడియో ప్రధాన కేంద్రం ఒకటి లండనులో ఏర్పాటు చేయనున్నారు. 3 కెనడాలో జరిగిన కామన్‌వెల్త్ బ్రాడ్‌కాస్టింగ్ సమావేశంలో జరిగిన పెద్ద నిర్ణయాలలో ఇదొకటి కేంద్రంగా ఉండిన కారణాన లండనులో యీ కేంద్రమును ఏర్పాటు చేయవలెనని నిర్ణయించడం జరిగినది. అవసరమయ్యే స్థలమూ, ఉద్యోగులనూ బిటిష్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషను సంతరించి పేడుతుంది. ఉద్యోగుల వేతనములను సమావేశానికి హాజరైనదేశాట దామాషా పద్ధతిలో భరించుతవి.

గోలకొండ గ్రంథాలయము

తాను వెలిగించిన దీపాలు

రచయిత కథకచక్రవర్తి మధురాంతకం రాజారాం-పేజీలు 114-వెల రు. 2-00లు. ప్రతులకు రచయితపేర "మొరాగల" చిత్తూరుజిల్లారు వ్రాయవలెను ఇది శ్రీగోదా గ్రంథమాలవారి కథాసాహితిలో ప్రథమ కుసుమము. ఇందులో తాను వెలిగించిన దీపాలు-జారుడుమెట్లు-చేదునిజం అను మూడు కథలున్నవి.

కథా రచయితలలో శ్రీ మధురాంతకం రాజారాం లబ్ధప్రతిష్ఠులు. దీనికి శ్రీ సంజీవదేవుగారి ప్రస్తావనయే సమీక్షా వ్యవహారమును నిర్వహించినది. ఈ రచయిత వృత్తిరీత్యా ఉపాధ్యాయులు కావటంచేత తగినంత సారస్వత వ్యాసంగం ఉండటానికి వీలుంది. ఈ కథలన్నిటలో ఉత్కృష్టత్రయము తొణికిసలాడుతుంది. ఇందులో రూపకాలంకారాలూ, సమాధి అనే గుణం తరుచుగా కనిపిస్తాయి.

శ్రీ గోదా గ్రంథమాలవారు సహృదయులు మన్ననల నందుకొనదలచి ఇట్టి ఆధునిక సాహిత్య ప్రక్రియలను ప్రచురింపదలచినట్లు పేర్కొన్నారు. "సిద్ధిర్లోకాద్దృశ్యా"

సైబీరియాలో భారత దేశపు తేనెటీగలు

మాస్కో, జూన్ 25

తేనెటీగిల పెంపకం సోవియట్ ప్రజల పురాతన వృత్తులలో ఒకటి.

దక్షిణ ప్రాంతాలైన కకేషియన్ పర్వతాలు, యుక్రెయిన్, సెంట్రల్ ఆసియా రిపబ్లిక్‌లలో ఈ పరిశ్రమ చాలా కాలంగా వుంది. ఉత్తర, దూర ప్రాచ్య ప్రాంతాలైన సైబీరియా, యూరల్ పర్వత ప్రాంతాలలో ఇది ప్రారంభమై 100 సం॥ అవుతుంది.

చిత్రమేమిటంటే ఈ సైబీరియా ప్రాంతాలలో స్థానికమైన రష్యన్ తేనెటీగలు ఏవీలేవు. భారతదేశం నుంచిపోయి అక్కడ నివాసాలేర్పరచుకున్న భారతతేనెటీగలేఉన్నాయి. ఇవి తొర్రల్లో చిన్న కుటుంబాలుగా నివసిస్తున్నాయి. ఇవి మామూలు తేనెటీగలకంటే తక్కువ తేనెనే సేకరించినా, మంచుపేరుకు పోయేటంత చలిని కూడా తట్టుకోడంలో వాటి కున్న శక్తి సోవియట్ శాస్త్రజ్ఞుల్ని ఆకర్షించింది. సైబీరియాలోను, దూరప్రాచ్యంలోను, ఈ తేనెటీగల పరిశ్రమనిప్పుడు బాగా అభివృద్ధి చేస్తున్నారు. ఇప్పుడక్కడ ఒక్కొక్క వ్యవసాయ క్షేత్రంలో 5 నుంచి 10 వేల వరకూ తేనెపట్టులున్నాయి. ఒక్కొక పట్టునుంచి 91 నుంచి 169 కిలో గ్రాములవరకూ తేనెను తీస్తున్నారు. సైబీరియాలోని "సైగా" వ్యవసాయ క్షేత్రంలో ఈ తేనెటీగల కుటుంబాలు సుమారు 7 వేల వరకూ వున్నాయి. నిరుడు ఈ క్షేత్రం, ఒక్క తేనె వ్యాపారంవల్లనే 10 లక్షల రూబుల్సు లాభం సంపాదించింది. ఆల్టాయ్ పర్వతాలలో ఒక ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రంలో 20 వేల తేనెపట్టులను పెంచుతున్నారు.

వీటిని ఇతర జాతి తేనెటీగలతో మచ్చికచేసి, సంపర్కం కలిగించి, కొత్త మిశ్రమజాతి తేనెటీగలను సృష్టించాలని సోవియట్ వ్యవసాయ శాస్త్రజ్ఞులు ప్రయత్నించారు. కాని వారి ప్రయోగాలు ఫలించలేదు.

ఇండియాలో తెల్ల పెద్ద బ్లాస్టు ఫర్నేస్

బ్రిటిష్‌సంస్థ నిర్మించనున్న పైనం

న్యూఢిల్లీ, జూన్ 25

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం విస్తరణలో భాగంగా సా॥ 70,00,000లు చేసే పెద్ద బ్లాస్టు ఫర్నేస్‌ను డరామ్ చేరువలోని హెడ్‌రైటర్స్ ఐరన్-స్టీల్ వర్క్స్ ఇంజనీరింగ్ లిమిటెడ్ నిర్మించనున్నది. రోజూ 1,500 టన్నుల దుక్కఇనుము తయారు చేసే బ్లాస్టు ఫర్నేస్‌నూ, గంటకు 900టన్నుల ఇనుప లోహమును శుద్ధం చేసే యంత్రమునూ, తత్సంబంధమైన ఇతర యంత్రములనూ సప్లయ్ చేయవలసినదిగా హెడ్‌రైటర్ సంస్థను కోరినారు. ఈయంత్రములను నెలకొల్పడానికి అవసరమైన పునాదులనూ నిర్మాణం పంట్టి ప్రమాణములనుకూడా యీ సంస్థయే సూచిస్తుంది. పరికరములలో [illegible] తయారుచేయాలు కరడియన్ స్టీల్ వర్క్స్ కాస్ట్ స్టీల్ కర్టిస్ విల్కాక్స్ ఒకటిగా దురాపూర్ కర్మాగారం నిర్మాణంలో ప్రముఖపాత్ర నిర్వహించినది. ఈసంస్థ రోజుకు 1,250 టన్నులదుక్కఇనుమును తయారు చేసే బ్లాస్టు ఫర్నేస్‌నూ, గంటకు 900టన్నుల ఇనుప లోహమును శుద్ధం చేసే యంత్రమునూ, తత్సంబంధమైన ఇతర యంత్రములనూ సప్లయ్ చేయవలసినదిగా హెడ్‌రైటర్ సంస్థను కోరినారు. ఈయంత్రములను నెలకొల్పడానికి అవసరమైన పునాదులనూ నిర్మాణం పంట్టి ప్రమాణములనుకూడా యీ సంస్థయే సూచిస్తుంది. పరికరములలో [illegible] తయారుచేయాలు కరడియన్ స్టీల్ వర్క్స్ కాస్ట్ స్టీల్ కర్టిస్ విల్కాక్స్ ఒకటిగా దురాపూర్ కర్మాగారం నిర్మాణంలో ప్రముఖపాత్ర నిర్వహించినది. ఈసంస్థ రోజుకు 1,250 టన్నులదుక్కఇనుమును తయారు చేసే బ్లాస్టు ఫర్నేస్‌నూ, గంటకు 900టన్నుల ఇనుప లోహమును శుద్ధం చేసే యంత్రమునూ, తత్సంబంధమైన ఇతర యంత్రములనూ సప్లయ్ చేసినది. ఈకొత్త పనినివెంటనే ప్రారంభమై రెండున్నర సంవత్సరాలలో పూర్తి అవుతుంది.

"గాజు స్నానాల గది"

లండన్, జూన్ 25

ఈ రోజులలో కొద్ది స్థలంలో బీదవాన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసుకొన వలసి వస్తున్నది. అట్టి సౌకర్యాలలో స్నానాల ఏర్పాటు ఒకటి బ్రిటిష్ సంస్థ ఒకటి తయారుచేసిన స్నానాల పళ్ళెమూ, పైవించి జల్లుగా నీటిని చిమ్మే పరికరమూ (షవర్) ఎంత తక్కువ స్థలంలోనైనా అమర్చుకొనవచ్చు. అంతస్థులలోనూ, జేరాలలోనూ హోటల్ గదులలోకూడా ఈ పరికరములను అమర్చుకొని హాయిగా స్నానం చేయవచ్చు.

కడలి నుండి భూమి: ఓడిపోయిన లేమి

తినగాతినగా గారెలు చేదవుతాయంటారు. వినగా వినగా మధురమైన కావ్యంగూడా విసుగేకల్గిస్తుంది. ఇక విషాదకావ్యం సంగతి చేదే చెప్పక్కర్లేదు, నేడు జీవితం ఒక విషాదకావ్యమే. యుద్ధోన్మాద నినాదాల దినదినగండం నూరేళ్ళాయువే అయింది. ప్రపంచంలోని పలుతావుల్లో వాస్తవ స్థితి ఇదే. అపూర్వ అనుభవ మనదగ్గ ఈవాస్తవ ప్రత్యక్షంగా పరిస్థితులను వీక్షించే ఇతరుల మనసులను గాఢంగా చూరగొనలేకపోవచ్చుగాని కొద్దిసేపైనా ఆ అనుభవాన్ని పంచుకునేట్లు చేస్తుందన్నమాట సత్యం.

సముద్ర తీరాన, ఐరోపాఖండపు వాయవ్య దిశలో ఒదిగివున్న చిన్న దేశం హాలెండు నిర్దుష్టమైన గాఢంగా పాతుకుపోయిన స్పష్టమైన జీవితాన్ని ఇక్కడ చూడొచ్చు. ఎవరైనా దీనిని గురించి ఆలోచించటానికి పూనుకుంటే ఆ నిర్దుష్టతను అర్థంచేసుకోటం ఏమంత కష్టంకాదు. ఐరోపా ఖండం చాలా చిన్నదే అయినా. విభిన్న సంస్కృతులకు, వివిధ జీవితాలకు ఆటపట్టని తెలుసుకున్నప్పుడు చాలా ఆశ్చర్యమే వేస్తుంది అయితే ఐరోపియతకు అన్ని విధాలా దూరంగావుండే ప్రత్యక్ష జీవితాలు బహుకొద్దే వున్నాయి. ఒకానొకప్పుడు స్పెయిన్ రాచరికానికి తలొగ్గిన హాలెండు దేశం నిర్దుష్టమైన ప్రత్యేకతను పొందగల్గిందంటే చెప్పుకోవలసిన విషయమే మరి....

ఒక జాతి జీవితమైన ప్రత్యేకతత్వాన్ని దాని నిర్మాణానికైన సుదీర్ఘ చరిత్రను కొద్దిమాటల పరిధిలో వర్ణించటమెలా? కాని హాలెండు దేశం ఈ సమస్యను సులభంగానే పరిష్కరించింది. ఏదో చూచివెళ్ళుదామని వచ్చే యాత్రికులు మనసులపై సైతం కొన్ని నిర్దుష్టరూపాలను, నిరుపమానమైన దృశ్యాలను గాఢంగా ముద్రవేస్తుంది. ఈప్రసక్తి వచ్చినప్పుడు నాకు మారిపస్‌లోని ప్రసిద్ధ చిత్రకారుడు పీటర్ డే హూగ్ రచించిన ఒక చిన్నచిత్రం తలపునకొస్తుంది. ఆచిత్రంలోని వస్త్రాలు, రూపాలు, జీవాన్ని పుంజుకున్నాయా అన్నట్లుడచ్ జాతి యతను వెల్లడిస్తున్నాయి. డచ్ జాతీ సుహృదయాన్ని చాటేవి పువ్వులు, వారి జాతీయతలోని అనురాగాని కవిసినట్లైన రూపులు, రకరకాలైన పువ్వులు, రమణీయమైన రంగులు, ఆశ్చర్యాన్ని కొల్పే వింత రూపులు, పొలాల్లో, తోటల్లో, పూపుల్లో-ఇంటింటా....కిటికీల్లో మనోహరంగా అలంకరించబడింది. మందస్మిత వదనాలతో సొగసులు వెదజల్లుతుండే పుష్పగుచ్ఛాలు ఆ పువ్వాలను త్రోసిపారెయ్యటానికి వీల్లేదు అని డచ్ ప్రజల సంతృప్తికి చిహ్నాలు, వారి సంతృప్తికి ప్రతిబింబాలు....

"సంతృప్తి" సంతృప్తి అనే పదం ఆ జాతీయుల సంతృప్తిని తెలియపరచటానికి చాలదేమో, రోజంతా కష్టపడి పనిచేసే గృహిణి, పనికితగ్గ వేతనం దొరుకుతుందనే సంతోషంతో నిర్ణీత వేళకు ఆఫీసుకు వెళ్ళే ఉద్యోగి, యూరప్ కంతటికీ ఆదర్శపాయుడైన డచ్ గ్రామికుడు, వీరళిదరూ బాహ్య ప్రపంచంలోని ఒడుదుడుకులతో నిమిత్తం లేకుండా బతుకుదామనుకునే వేదాంతులూకారు. ఏదో ప్రాణాలు నిలబెట్టుకోటానికి పిడికెడు మెతుకులు దొరికితే చాలనుకునేవారు కారు. సంతృప్తంలేని నిజమైన సిసలైన పూర్తి తృప్తి. కష్టానికి తగినఫలం, జీవితానికి చేకూరగలదనే సంతృప్తి. అదే వారి జీవిత వికాసం, జీవితస్ఫూర్తి. కేవలము భోగ భాగ్యాలతో సంతృప్తి మూరదనే సత్యాన్ని సమర్థించలేని వారికి ఈగగ్నత్యాం ఈర్ష్యపుట్టి కలిగి ఇది ఉదయం, సాయంకాలం కొద్ది సేపు [illegible] పొలాలకు [illegible] పొలాలకు [illegible] పొలాలక

దక్షిణ వీట్నాంలో బౌద్ధులపై అక్రమాలు

సమితిలో చర్చకు సింహళం, ఇండియా, కాంబోడియాలు ప్రతిపాదించే సూచన

కొలంబో, జూన్ 25

దక్షిణవీట్నాం ప్రభుత్వ హయాంలో బౌద్ధులపట్ల ఘోరంగా ప్రవర్తిస్తున్న పరిస్థితులపై, సింహళం, ఇండియా, కాంబోడియాలు ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో చర్చను ప్రతిపాదించనున్నట్లు తెలుస్తున్నది.

ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ సెప్టెంబరులో జరుగుతుంది.

ఇటీవల దక్షిణవీట్నాంలోని బౌద్ధులపై జరుగుతున్న అత్యాచారాల్ని గురించి, ప్రధాని శ్రీసిరిమావో తనను తాపరామర్శించిన ఘటనలను సింహళ ప్రభుత్వానికి తెలిపారు. ఐక్యరాజ్య సమితిలో సింహళ ప్రతినిధి ఈ విషయమై తెచ్చే ప్రతిపాదనను బలపరచాల్సిందిగా భారత శాశ్వత ప్రతినిధికి ఆ దేశస్తున్నట్లుకూడా సింహళప్రధానికి భారత ప్రధాని ఒక లేఖద్వారా వ్రాశారు.

కాంబోడియా అధిపతి ప్రిన్స్ నరోదం సిహానౌక్ కూడా దక్షిణవీట్నాంలో బౌద్ధులపై నోరోడ్రియం ప్రభుత్వం కావిస్తున్న అత్యాచారాల్ని గురించిన సింహళ ప్రతిపాదనను కాంబోడియా కూడా బలపరుస్తుందని తెలియజేశాడు.

ఈసమస్యపై బర్మా, థాయిలాండ్‌ల మద్దతు లభించగలదని సింహళం భావిస్తున్నది.

—....

జార్జిటౌన్‌లో నాల్గు ప్రేలుళ్లు

నగర సమీపాన కొట్లాటలు కూడా

జార్జిటౌన్, జూన్ 25

గతరాత్రి జార్జిటౌన్‌లో నాల్గు ప్రేలుడు సంఘటనలు జరిగాయి. ఈ ప్రమాదాల వల్ల ఐదుగురు గాయపడ్డారు. హోం వ్యవహారాలు ఆరోగ్యమంత్రాంగ శాఖల భవనాలు దెబ్బతిన్నాయి.

ఒక భారతీయుడు నిర్వహిస్తున్న సినిమాహాలు తగులబడి పోయింది. కూడా. ఈ ప్రేలుళ్ళవల్ల ఒక స్టీమరు కేంద్రం కూడా ధ్వంసమైంది.

జార్జిటౌన్‌కు 10 మైళ్ళ దూరాన రంగుజాతుల వారిమధ్య కలహాలుసంభవించి నల్లరు నీగ్రోలు గాయపడ్డారు.

భవనాల్లో పైనమైట్లుప్రేల్చేందుకు జనసమూహం గుంపులుగా వచ్చి నీగ్రో వాచ్‌మన్‌లను బెదరగొట్టి లోన ప్రవేశించి భర్నిచరుఅంతా ధ్వంసం చేశారు.

ఇజ్రాయిల్ నూతన ప్రభుత్వం

యెరూసలెం, జూన్ 25

ఇజ్రాయిల్ ప్రతిపాదిత ప్రధాని లెవిఎష్కోల్ నిన్న పార్లమెంటుకు ఒక కొత్త మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన కావించాడు.

ఇజ్రాయిల్ ప్రధాని సదవికిదేవిడ్ బెంగూరియన్ వారంరోజుల క్రితం రాజీనామా చేసి ఉన్న విషయం పాఠకులకు తెలిసినదే.

కొత్త ప్రభుత్వంలో నాల్గుపార్టీలు కలిసి ఉన్నాయి. కార్మిక మాపై పక్షం, వామపక్ష అహుడూత్‌హోవోడా, నేషనల్ రిలిజియస్ ఫ్రంట్, అల్ట్రా రిలిజియస్ పార్టీ అగుడాత్ ఇస్రాయెలు పార్టీలతో కూడిన ప్రభుత్వం ఏర్పాటు చేయబడింది.

వైదొలిగిన ప్రభుత్వంలోని మంత్రులు వారిపోర్టు ఫోలియోలు చాలవరకూ యథాతథంగానే ఉన్నాయి.

—

ఏ సమస్య పరిష్కారానికైనా ప్రయత్నించడానికి సిద్ధం

ఆచార్య వినోబాభావే ప్రకటన

కలకత్తా, జూన్ 25

స్థానికంగా కాని, జాతీయంగాగాని అంతర్జాతీయంగాగానీ ఏర్పడే ఏ సమస్యనైనా సరే ఎప్పుడవసరమైతే అప్పుడు ఎక్కడవసరమైతే అక్కడ పరిష్కరించడానికి తన సుహృద్భావ కృషిని వినియోగించడానికి తాను సిద్ధమేనని ఆచార్య వినోబాభావే నిన్న ప్రకటించారు.

స్థానికంగా ఒక ప్రార్థనా సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ వినోబాభావే ఇండియా-పాకిస్తాన్ వివాదంలోగాని, చైనా-ఇండియా వివాదంలోగాని ఉభయ పక్షాలవారూ సమావేశమై ఇచ్చిపుచ్చుకొనే ధోరణి ప్రదర్శించి ఒక పరిష్కార మార్గం కనిపెట్టాలని అన్నారు.

నిన్న ఉదయం ఆయన ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ జి. డి. బిర్లాను కొందరు ఉపాధ్యాయులను, మహిళా కార్యకర్తలను కలిసి మాట్లాడారు.

గవర్నమెంట్ ఎంప్లాయీస్ (కన్‌స్యూమర్స్) కోఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్

C. S. P. No. 8. ముకరంజాహి రోడ్డు T. A. 191

హైద్రాబాద్.

ఎన్నికలు

డిపో స్థాయిలో ప్రతినిధుల ఎన్నిక, ప్రతినిధుల ద్వారా స్టోర్సు డైరెక్టర్ల (పరిపాలకులు) ఎన్నిక యీ క్రింద కనుబరచినట్లు జరిపించుటకు స్టోర్సు కార్యవర్గము నిర్ణయించినది.

1. డిపో స్థాయిలో ప్రతినిధుల ఎన్నిక. — ఆదివారము 30-6-63న ఆయా డిపోల ఆవరణలలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు. మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 వరకు.
2. 30-6-63న ఎన్నుకొనబడే ప్రతినిధుల ద్వారా డైరెక్టర్ల ఎన్నిక. — ఆదివారము 7-7-63న ఉదయం 11 గంటలకు స్టోర్సు ఆవరణలో అనగా C. S. B. No. 8 ముకరంజాహి రోడ్డు హైద్రాబాద్ వద్ద.

డిపోలలో తమ పేర్లను నమోదు చేసుకొనని సభ్యులు దయచేసి వెంటనే ఒక డిపోలో తమ అనుకూలము మేరకు నమోదు చేయించుకొన్న ఎన్నికల కార్యక్రమములో పాల్గొనుటకు అర్హత పొందగలరని తెలియజేయడమయినది. సభ్యులు అవసరమయిన ఇతర విషయములను వివరణలను స్టోర్సులో కానీ డిపోలలో కానీ పొందగలరు.

సం.

సెక్రటరీ.

జంట నగరములలోని పౌరుల అత్యంతావశ్యకత మరియు చిరకాలపు సుదీర్ఘమైన కోర్కెను నిర్వహించుటకు

శ్రీనివాసకాలేజీ ఆఫ్ కాంపిటీషన్స్

అధికారుల

హైద్రాబాద్ — బజీబజార్ విడివర్గ

శ్రీనివాసశిశువిహార్

చేర బాలబాలికలకు ప్రత్యేకమైన కిడర్‌గార్టెన్ విభాగంను ప్రారంభించుటకు సిద్ధమైనదని తెలుపుటకు సంతసించుచున్నారు.

మాంటెస్సోరి పద్ధతిన అధునాతనమైన అనన్యసామాన్యమైన పరికరములతో శ్రేష్ఠమైన ప్రప్రథమ సాటిలేని సన్నివేశ మరల ప్రారంభించబడుచున్నది.

నేటి నుండే ప్రవేశములు ప్రారంభం

(A. A) విరాళములు లేవు — పరిమితమైన సీట్లు.



హైదరాబాద్-ఎ

గురువారం జూన్ 27

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత, కార్యక్రమవివరణ, 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశము, 7-20 సంగీతశిక్షణ, 7-30 లలితసంగీతం, 7-45 ఎమ్.ఎస్. సుబ్బలక్ష్మి 8-00 ఆం-వా. 8-15 విజయవాడ వలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యమము, ఉద్యోగము-శిక్షణ చర్చ వార్తావాహిని సినీగీతి, 1-00 స్త్రీలకు (ఉర్దూ, 1-30 లలితసంగీతం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ వి వలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ వి వలె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, కార్యక్రమ వివరణ, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 ఉర్దూ లో కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 మరాఠీ శ్రోతలకు, 7-30 హైదరాబాద్ వి వలె, 7-45 రాగం. తానంపల్లవి. 8-30 ఢిల్లీ నుండి కిలే, 8-40 విరామసంగీతం 8-45 కాస్త తరంగ్: నిలయ విద్యార్థులు 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 కవిగోష్ఠి దేశ అత్యవసర పరిస్థితిపై, 10-00 సితార్, వయొలిన్: నిలయ విద్యార్థులు, 10-35 వాతావరణసూచన ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 జె.నటరాజన్, 1-30 హైదరాబాద్ ఎ వలె 2 00 వాతావరణ సూచన జె. నటరాజన్, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, రాష్ట్రాభివృద్ధి గోష్ఠి, 7-30 పరిశోధక పితామహుడు; కొమరాజు ప్రసంగం ఆదిరాజు వీరభద్రరావు, 7-45 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఇండియా-చైనా భూతం, 9-30 హైద్రాబాదు ఎ వలె, 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి. జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటివిశేషం, 7-20 చతురంగంకదంబకార్యక్రమము 7-30 టి.కె. రంగాచారి, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గేయాలు 8-30 నామగిరిపేటై కృష్ణన్: నాదస్వరం, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 టి.కె. రంగాచారి, 1-30 భారతదేశం: చైనాభూతం రూపకం 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, గ్రామీణ రేడియోగోష్ఠి బావగారి కబుర్లు ప్రకటనలు, ధరలు, వాతావరణము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, రాష్ట్రాభివృద్ధి గోష్ఠి, 7-30 ప్రసంగం, 7-45 రాగం, తానం, పల్లవి, 8-30 రేడియో న్యూస్ రీలే, 8-40 లలితసంగీతము 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఇండియా-చైనా భూతం, 9-30 కవిగోష్ఠి 10-00 సంగీతరూపకములు మరియు ఎంటలు, భామకలాపం 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

సహకార రంగంలో ఇతోధిక వ్యవసాయ, పారిశ్రామికోత్పత్తి

నిరంతర కృషికై ఆంధ్ర ప్రదేశ్ సహకార సమావేశం విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 25

వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో దేశం స్వయం పోషకత్వం పొందడానికి వీలుగా అధికోత్పత్తికై సహకార సంఘాలు అవిరత కృషిచేయాలని విజ్ఞప్తిచేస్తూ, సహకారరంగంలో ఇతోధికంగా వ్యావసాయిక పారిశ్రామికోత్పత్తి జరగాలని, ఇక్కడజరిగిన ఆంధ్ర ప్రదేశ్ సహకార సమావేశం తీర్మానించింది.

పారిశ్రామికసొసైటీలను శాస్త్రీయ ప్రామాణికపై ఏర్పాటు చేయాలనీ, ముడిపదార్థాలతో సహా అన్ని అవసరాలను తగినంతగా పారిశ్రామిక సహకార సొసైటీలకు సరఫరా చేయాలనీ ఈ సమావేశం పేర్కొన్నది.

ఇట్టి సహకార సొసైటీలకు సరిపోను ఆర్థిక సహాయం చేయాలని, సమావేశం ప్రభుత్వానికివిజ్ఞప్తి చేసింది.

బంజరు భూములు యెక్కడ లభ్యమైతే అక్కడి ఫల సేద్య సొసైటీలను ఏర్పాటు చేసి, వాటికి ఆర్థికంగా, ఇతర విషయకంగా తగు సహాయము చేయాలని కూడా విజ్ఞప్తి చేసింది.

ఉత్పాదక సొసైటీలకు అగ్రప్రాధాన్యం

ఉత్పాదక సహకార సొసైటీలకు అగ్ర ప్రాధాన్యం ఇవ్వాలని కూడా సమావేశం ప్రభుత్వానికివిజ్ఞప్తిచేసింది.

ఈయూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ జి. వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన రెండవతూరి సమావేశం "సహకార మార్కెటింగ్, సక్రమ పంపిణీ" అను అంశాన్ని చర్చించింది.

సరసమైన ధరలకు సమధాన్యాలను విక్రయించడానికి గాను ఉత్పత్తిదారులకు సక్రమంగా ఏర్పాటుచేయని పక్షములో, వినియోగదారులు ఎక్కువ డబ్బు చెల్లించవలసి ఉంటుందని ఏకతీర్మానంలో పేర్కొనబడింది.

సరస ధరలకు విక్రయం

ప్రాసెసింగ్ పనితో సహా, సరసధరలకు వ్యవసాయదారుల పంటలను, విక్రయింప చేసే పనిని మార్కెటింగ్ సొసైటీలు చేపట్టాలని ఈసమావేశము విజ్ఞప్తి చేసింది.

వినియోగదారుల సహకార సొసైటీలు ప్రభుత్వం అధీనంలో ఉండటాన్ని సమావేశం నిరసించింది. అనధికారులు, అనుభవజ్ఞులైన సహకార కార్యకర్తల సేవలను వినియోగించుకోవడములేదని సయావేశం విమర్శించింది.

స్థానిక సహకార కార్యకర్తల సహకారముతో మార్కెటింగ్ సొసైటీలు వినియోగదారుల స్టోర్లు యేర్పాటు అయ్యేటట్టు ప్రభుత్వం చూడాలని ఈ సమావేశం అభ్యర్థించింది.

సహకార ప్రాతిపదికపై జరిగే ఉత్పత్తులన్నింటినీ సహకార సొసైటీల ద్వారా పంపిణీ చేయాలని పేర్కొనబడింది.

చివరి సమావేశం శ్రీ మాధవరావు అన్వారీ అధ్యక్షతన జరిగింది.

ఆంధ్ర ప్రదేశ్ సహకార సొసైటీల బిల్లులోని వివిధక్లాజులను ఈసమావేశం విపులముగా చర్చించింది.

బిల్లులోని కొన్ని క్లాజులపై విమర్శ

ఎట్టి కారణాలు లేకుండానే, సహకార సొసైటీల నిర్వహణలో సహకార సొసైటీల రిజిస్ట్రారు జోక్యము కల్పించుకొనే అవకాశమిచ్చే ఈ బిల్లులోని కొన్ని క్లాజులను ఈ సమావేశములో పాల్గొన్న ప్రతినిధులు తీవ్రముగా విమర్శించారు.

ఈ సమావేశములో ప్రతినిధులు పెక్కు సవరణలు సూచించారు.

లాభాలు ప్రకటిస్తున్న సొసైటీల కార్యనిర్వాహకవర్గానికి గౌరవ భృతి చెల్లించాలన్న తీర్మానాన్ని ఈసమావేశం ఆమోదించింది.

—

ఆర్థర్ లాల్ రాజీనామా

న్యూఢిల్లీ, జూన్ 25

ఆస్ట్రియాలోని భారత రాయబారి, 14 రాజ్యాల జెనీవా నిరాయుధీకరణ సమావేశపు భారత ప్రతినిధి అగు ఆర్థరులాల్ వ్యక్తిగత కారణాలపై తన పదవికి రాజీనామా చేశారు, ఆయన ఐ.సి.ఎస్. అధికారి.

త్వరలో ఆయన అమెరికాలో ఒక ప్రయివేటు సంస్థలో ఉద్యోగానికి కుదరనున్నట్లు తెలుస్తున్నది.

కార్యక్రమము, రాష్ట్రాభివృద్ధి గోష్ఠి, 7-30 ప్రసంగం, 7-45 రాగం, తానం, పల్లవి, 8-30 రేడియో న్యూస్ రీలే, 8-40 లలితసంగీతము 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఇండియా-చైనా భూతం, 9-30 కవిగోష్ఠి 10-00 సంగీతరూపకములు మరియు ఎంటలు, భామకలాపం 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మీనాక్షిదేవాలయ కుంభాభిషేకం

కంచి కామకోటిపీఠ శ్రీ శంకరాచార్యచే యాగశాలపూజ

మధుర, జూన్ 25

శ్రీ మీనాక్షి సుందరేశ్వరస్వామి వారి దేవాలయం కుంభాభిషేకోత్సవ సందర్భంగా గతరాత్రి యాగశాల పూజ జరిగింది. ఈ కుంభాభిషేకానికి రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ హాజరుకాదలిచారు కాని వారి ఆరోగ్యము బాగుండనందున ఈ కార్యక్రమం రద్దు పరుచుకున్నవిషయం పాఠకులకు తెలిసినదే.

ఈ యాగశాల పూజసందర్భంగా రాష్ట్రపతి ఆరోగ్యం కుదుటపడేందుకు ప్రార్థనలు జరుపబడ్డాయి.

కుంభాభిషేకం శుక్రవారంనాడు జరుగుతుంది. తదనంతరంకూడా రాష్ట్రపతి ఆరోగ్యాన్ని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు జరుపడానికి ఏర్పాట్లు జరిగాయి.

యాగశాలపూజకు కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకరాచార్య ఋత్విక్కుగా ఉన్నారు. మీనాక్షి దేవాలయ పునరుద్ధరణ సంఘాధ్యక్ష కార్యకర్తలు శ్రీ శంకరాచార్యకు పూర్ణకుంభముతో స్వాగతమిచ్చారు. యాగశాల పూజానంతరం వారిని దేవస్థాన గౌరవాలతో లాంఛనాలతో సన్మానించారు.

బంగాళాఖాతంలో ఆటోమేటిక్ వాతావరణ సమాచార కేంద్రం

మద్రాసు, జూన్ 25

అమెరికాలో నిర్మించబడిన ఆటోమాటిక్ సాగర వాతావరణ సమాచార కేంద్రం మొన్న మద్రాసు చేరింది. నొమేడ్ అనే ఈ వాతావరణ నౌకను అంతర్జాతీయ హిందూమహా సముద్ర పరిశోధన బాలూకు అమెరికా వాతావరణ కార్యక్రమంలో భాగముగా మద్రాసు- పోర్టుబ్లెయర్ (అండమాన్స్) రేవుల మధ్యలో లంగరువేసి ఉంచుతారు.

సుమారు తొమ్మిది టన్నుల బరువు గలఇది, దీని ఇతర పరికరాలు యు.ఎస్.ఎస్. స్టీల్ సైంటిస్టు అనే సరుకుల నౌకనుంచి మద్రాసు రేవులో గత వారాంతంలో దించబడినవి. దీనితోపాటే ఈ నౌకనుంచి 10 లక్షలటన్నుల అమెరికన్ పాలపొడి కూడా దించబడింది.

నొమేడ్ సెప్టెంబరు వరకూ-అంటే సముద్ర మధ్యలో లంగరు వేయటానికి వాతావరణ పరిస్థితులు అనుకూలించే వరకూ పోర్టు బ్లెంట్ జార్జిలోని భారత నౌకాదళ కేంద్రంలో ఉంటుంది. తరువాత దీనిని బంగాళాఖాతములో మద్రాసుకు 200 మైళ్ళ దూరాన లంగరు వేస్తారు. భారత నౌకాదళం ఈ పని చేస్తుంది.

దీన్ని లంగరు వేసే చోటు వేడి తుపానులు తరచుగా వచ్చే ప్రాంతం.

"నొమేడ్ ప్రతి ఆరుగంటల కొకసారి దానంతట అదే తిరుగుతూ గాలి ఉష్ణోగ్రత, సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత, వాతావరణ పీడనం, వాయువేగం, వాయుమార్గం గురించి సమాచారం సేకరిస్తుంది. ఈ సమాచారము సాంకేతిక పదజాలంలో పార్టువేవు రేడియోద్వారా ప్రసారం చేయబడుతుంది. ఈ ప్రసారాలు సాధారణముగా 600 మొదలు 1000 మైళ్ళ దాకా వినపడతవి. హిందూ మహాసముద్ర అంతర్జాతీయ పరిశోధనకార్యక్రమంలో ఇటువంటి కేంద్రాన్ని విని యోగించటం ఇదే మొదటి సారి.

అమెరికానుండి మరో 20 లక్షల టన్నుల బియ్యం

వచ్చే సంవత్సరం నుండి కొత్త పి.ఎల్. 480 ఒప్పందంద్వారా లభిస్తాయని శ్రీపాటిల్

న్యూఢిల్లీ, జూన్ 25

కొత్త పి. ఎల్. 480 ఒప్పందం ఒకటి వచ్చే సంవత్సరంలో తయారవుతుందనీ దానిప్రకారం భారతదేశానికి అమెరికా నుండి 2 మిలియన్ టన్నుల బియ్యంలభిస్తాయనీకేంద్రాహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న విలేకరుల గోష్ఠిలో తెలిపారు.

ఈ బియ్యం పూర్తిగా నిలువగా ఉంచబడుతాయి. ఈ బియ్యం నాల్గు సార్లుపంపబడుతాయి. ఏడాదికొక్కసారి సౌకర్యద్వారా 5 లక్షల టన్నుల బియ్యం ఈఒప్పందం ప్రకారం భారతదేశానికి చేర్తాయి. వచ్చే సంవత్సరం నుండి ఈ సప్లయి ప్రారంభమౌతుంది.

ప్రస్తుతంఅమల్లోఉన్న పి.ఎల్.480 ఒప్పందం ప్రకారం అమెరికా ఇంకా 150 వేల టన్నుల బియ్యాన్ని ఇండియాకు పంపించాలి.

వచ్చేయేడు కొత్త పి. ఎల్. 480 గోధుమ ఒప్పందంపట్ల కూడా అమెరికా సుముఖంగాఉన్నట్లు శ్రీపాటిల్ నిన్నవిలేఖరులగోష్ఠిలోప్రస్తావించారు. 1964 తర్వాత భారతదేశపు గోధుమ అవసరాలు ఇంకా అంచనా వేయబడనందున యీ విషయమై నిర్దిష్టమైన ప్రతిపాదనలు జరుగలేదని ఆయన అన్నారు. ఇప్పుడుఅమల్లోఉన్నగోధుమ ఒప్పందం ప్రకారం అమెరికా నుండి ఇప్పటివరకూ 8 మిలియన్ల టన్నుల గోధుమలే వచ్చాయి, మరో 4 మిలిన్ టన్నులు వచ్చే సంవత్సరం చేర్తాయి మిగిలినగోధుమను 1965లో పంపడానికి అమెరికా అధికారులు అంగీకరించారు. కానిఒప్పందంమాత్రం వచ్చే సంవత్సరంతోనే ముగుస్తుంది.

అయితే భారతదేశం ఎప్పటికి ఆహార స్వయం సమృద్ధతను సాధిస్తుందన్న ప్రశ్నకు శ్రీ పాటిల్ తనావిషయం నిర్దిష్టంగా చెప్పజాలనన్నారు. బహుశా 1972 నుండైనా విదేశాలనుండి ఆహార ధాన్యాల దిగుమతి అక్కర ఉండదనుకుంటానని ఆయన ప్రస్తావించారు.

—

మన్మాడ్ సెక్షన్‌లో తిరిగి ఎకాయెకి రైళ్ళ ప్రయాణం

హైద్రాబాదు, జూన్ 25

కర్మాడ్ - గేట్‌రాయ్‌ల మధ్య గూడ్సురైలు వ్యాగన్‌లు తోల్తా కొట్టిన ఫలితంగా రాకపోకలకు అవరోధం కలిగిన విషయం మాపాఠకులకు విదితమే. ఇప్పుడుతిరిగియథావిధిగాఎక్స్‌ప్రెస్ పాసింజర్ రైళ్ళరాకపోకలకు ఏర్పాటు చేయబడ్డట్లు రైల్వేశాఖవారు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొనబడినది.

పశ్చిమ కూటమిలో సమైక్యత నెలకొనాలని కెన్నడీ ఉద్ఘాటన

ఫ్రాంక్‌ఫర్టు, జూన్ 25

పాశ్చాత్య మిత్రరాజ్య కూటమిలో సైనికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఐక్యత నెలకొనాలని ప్రెసిడెంట్ కెన్నడీ నేడిక్కడ గట్టిగా చెప్పారు.

పశ్చిమ రాజ్యాల భవితవ్యత అట్లాంటిక్ సంఘటనపైనే ఆధారపడి ఉందని ఆయన తెలిపారు.

ఇక్కడొక అసెంబ్లీహాల్‌లో ప్రసంగిస్తూ కెన్నడీ ఇంకా ఇలా అన్నారు:

"కూటమి ఛిన్నాభిన్నం కావడం నుంచి మన అందర్ని రక్షించగలిగేది సంపూర్ణ సమైక్య యూరోప్ ఒక్కటే.

ప్రచ్ఛన్న యుద్ధ ఉద్రిక్తతను తొలగించే అణ్వాయుధాల ప్రమాదాలను తగ్గించే అవకాశాలను పశ్చిమ రాజ్యాలు అన్వేషించాలని ఆయన అన్నారు.

ప్రస్తుతం అస్వతంత్రులైన యూరోపియన్ల ఆశయ సాధనను పటిష్ఠం చేయడానికీ, వారి సంబంధాలను పునరుద్ధరించడానికీ, మనమంతా కలసి కృషిచేయాలనీ, తద్వారా వారి స్వేచ్ఛాభిలాష, జాతీయతా భావం సజీవమౌతుందనీ కెన్నడీ ఉద్ఘాటించారు.

—

జైపూర్‌లో ఒక సంస్థ రికార్డులు స్వాధీనం

ఇన్‌కంటాక్సు అధికారులచే

జైపూరు, జూన్ 25

కొందరు రాజస్థాన్ మంత్రులు పి.సి.సి. కార్యకర్తల పేరిట పెద్దపెద్ద మొత్తాలున్నట్లు అకౌంట్లలో వ్రాయబడిఉన్న ఒక స్థానిక సంస్థ రికార్డుల్ని ఇన్‌కంటాక్సు అధికారులు స్వాధీనపరుచుకున్నారు.

ఆదాయాన్ని సరిగా తెలుపకుండా ఉంచే నిమిత్తం కొన్నిపద్ధతుల్ని ఆసంస్థ అవలంబించినట్లు అనుమానం పైరికార్డులు స్వాధీనపరుచుకోబడ్డాయి. రికార్డుల నన్నింటిని 70 స్థాల్లో 8 పెట్టెల్లో తీసుకుపోయారు. దర్యాప్తు ఒకమాసం పట్టవచ్చునట.

ఈ సోదా మే 30, 31 తేదీల్లో జరిగింది.

కేంద్ర వినియోగదారుల స్టోర్సు కృషికి మంత్రి ఎస్. కె. పాటిల్ ప్రశంసలు

హైదరాబాదు, జూన్ 25

సహకారశాఖవారు ప్రభుత్వోద్యోగులను వాణిజ్య మేనేజర్లుగా నియమించే పద్ధతి శ్రేయస్కరం కాదనీ, సహకారసంస్థలపని మందగించగలదనీ కేంద్ర సహకారశాఖమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ విమర్శించారు.

ప్రభుత్వోద్యోగులు కేంద్ర వినియోగదారుల స్టోర్సుపని చేస్తున్న విధానాన్ని మంత్రి ప్రస్తుతించారు. మోజంజాహి మార్కెట్ వద్ద ఇటీవల జరిగిన ఒక ఉత్సవంలో మంత్రి పై విధంగా అన్నారు.

వ్యవసాయభూమి అమ్మకమునకు సిద్ధముగా నున్నది

వరంగల్ జిల్లా, వరంగల్ తాలూకా కూమ్‌పల్లి గ్రామం, మహదేవ్‌పూర్ రోడ్, వరంగల్ వద్ద నున్న "కాన్సెర్లబజర్" సురూరు 242 యకరముల వ్యవసాయ భూమి అమ్మకమునకు సిద్ధముగా నున్నది. 242 యకరములలో 200 యకరములు మెట్ట. 42 యకరములు పల్లం భూమి కలదు.

సంప్రదించండి:

అన్సరీ బేగం

చిరునామా: 12-2-249, ముకరంజాహి నగర్ కార్వాన్ సాహు, హైద్రాబాద్

13 వ వారం!

లలితా శివజ్యోతి ఫిలిమ్స్ వారి:

లవకుశ

(ఈస్టుమన్ కలర్)

బసంత్ హైద్రాబాద్ 2-00, 6-00 9-45

నటరాజ్ సికింద్రాబాద్ 6-00, 9-45

—ఫ్రమియా రిలీజ్.

నేడు సా॥ 6-30 గం. విడుదల

భారతాన్యాయుని బంగారు పతకం పొందిన చిత్రం.

అనూరాధ

తా: లీలానాయుడు, బాలరాజ్ సహని.

జియాఖాన్

మల్లేపల్లి

ఆటలు: 6-30, 9-30.

తదుపరి మార్పు

'సహెరా'

నేటి రాత్రి

సి. ఎల్. కపూర్స్:

సచ్చే మోతి

దర్శకత్వం: ఓమీ బేడి. సంగీతం: ఎస్. దత్త.

రిలీస్: సహెర

తా: జితేన్, సుశీల్ కుమార్, జీవన్, మహమోహన్ కృష్ణ, గోపీకృష్ణ, నాజ్, హెలెన్, టున్ టున్, జానీవాకర్.

లిబర్టీ బషీర్‌బాగ్, ప్రకాశ్ సుంగల్ హోటల్, ఆటలు: 3-30, 6-30, 9-30.

మినర్వా- సికింద్రాబాద్ ఆటలు: 6-30, 9-30.

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

6 వ సంయుక్త వారం

వాసు ఫిలిమ్స్ (మద్రాసు)

భరోసా

తా: గురుదత్, ఆషాపరేఖ్, మహమూద్, సుభాషిణి.

దర్శకత్వం: కె. శంకర్. సంగీతం: రవి.

రాయల్- హైద్రాబాద్ ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

మనోహర్- సికింద్రాబాద్ ఆటలు: 6-15, 9-30.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

4 వ సంయుక్త వారం!

అనురూపా వారి: "అనురాగం"

(తెలుగు సాంఘిక చిత్రం)

దర్శకత్వం: రామినీడు. సంగీతం: పెండ్యాల.

తా: భానుమతి, జి. వరలక్ష్మి, గుమ్మడి.

సాగర్ ప్యారడైజ్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

—వాణి విడుదల.

28-6-63 (శుక్ర) సా॥ 3-30 గం॥ విడుదల

తిరిగి సవరణచేసిన తరువాత సికింద్రాబాద్‌లో ప్రథమ పర్యాయం వస్తున్నది

ఫిల్మాలయా సమర్పించు ఎస్. ముఖర్జీస్:

'ఏక్ ముసాఫిర్ ఏక్ హసీనా'

తా: జాయ్‌ముఖర్జీ, సాధన, కమల్.

దర్శకత్వం: రాజ్ ఖోస్లా సంగీతం: ఒ. పి. నయ్యర్

మిసర్వా - సికింద్రాబాద్

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల

12 వ సంయుక్త వారం

అనుపమా ఫిలిమ్స్:

ఈడూ జోడు

దర్శకత్వం: తిలక్. సంగీతం: పెండ్యాల.

రీగల్- సైదాబాద్ రహత్- ముషీరాబాద్

ఆటలు: 6-00 మరియు 9-30.

వెంకటలక్ష్మి-ఖమ్మం మెట్ట టి.ఆర్.టాకీస్-పార్వతీపురం

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.



మెసర్స్ కల్లసూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు
నెం. 41412 (42262)
హైదరాబాద్, జూన్ 25
(క్వింటల్ ధరలు)
(క్వింటల్ అంటే 100కిలోగాములు)

పాలకులుబియ్యం	56-00 59-00
గుజ్జలు	60-00 62-00
19 నంబర్లు	52-00 57-00
దొడ్డబియ్యం	49-00 51-00
బసంగి	50-00 52-00
నానకరాములు	56-00 62-00
బంగారుతీగెలు	66-00 72-00
గొస్టెలియ్యం	49-00 50-00
కొత్తసాంబర్లు	65-00 74-00
పాతసాంబర్లు	68-00 75-00
కుసుమబియ్యం	
పచ్చన్నలు	35-00 38-50
చప్పజొన్నలు	29-00 35-00
తెల్లజొన్నలు	41-00 49-00
పసుపు	144-00 145-00
కందులుపెద్ద	60-00 67-00
కందులుచిన్నవి	55-00 61-00
మినుములు	70-00 75-00
పెసలు	44-00 44-50
పెసలు	41-00 45-00
పెసలు	30-50 31-00
నెల్లం	100-00 115-00
మిరపకాయలు	220-00 295-00
చింతపండు	45-00 70-00
పుల్లిగడ్డ	22-00 26-00
యెల్లిగడ్డ	80-00 85-00
తెల్లనువ్వులు	100-00 110-00
ఆముదాలు	56-00 58-00
ధనియాలు	70-00 77-00
కుసుమలు	43-00 48-00
ఇలాచిపల్కు పెద్దది	100-00 112-00
ఇలాచిపల్కు సం॥1కి	73-00 83-50
బన్సిగోధుమలు	60-00 70-00
బాలిగోధుమలు	50-00 57-00
కందిపప్పు పెద్దది.	84-00 89-00
కందిపప్పుచిన్నది	79-00 83-00
పెసరపప్పు	55-00 56-00
మినుపపప్పు	100-00 103-00
పెసరపప్పు	64-00 66-00
పల్కు సూనె 10కిలో	18-25 18-37
కల్లపిండి	25-00 25-50
అనుములు	
పత్తిగింజలు	86-00 89-00

నగరంలో పాలసరఫరా

హైద్రాబాదు, జూన్ 25

పాలసరఫరాలో తాత్కాలికంగా కొరత ఏర్పడినందుకల్ల 1963 జూన్ 25వ తేదీ ఉదయమునుంచి కార్డులు ఉన్న వారందరికీ వారి కోటాలతో నిమిత్తము లేకుండా అందరికీ సగము లీటరు పాలు మాత్రమే సరఫరా చేస్తారనీ పరిస్థితి చక్కబడేవరకూ ఈప్రకారమే పాలసరఫరా జరుగుతుందనీ హైద్రాబాదులోని పాలసరఫరా పథకం ప్రత్యేకాధికారి తెలిపారు.

నటి మీనాకుమారి ఇంట చోరీ నేరం

సేవకుడు రమేశ్ మరి నల్గురి అరెస్టు

ఝాన్సీ, జూన్ 25

ప్రఖ్యాత సినిమా నటి మీనాకుమారి ఇంట 2 లక్షల 80 వేల రూపాయలదాకా చోరీ జరిగినట్లు పాఠకులెరిగిన అంశమే.

ఈ చోరీ సందర్భంగా బొంబాయి పోలీసుల సహాయంతో స్థానిక పోలీసులు జూన్ 22 న నాల్గు ఇళ్లు సోదా చేశారు. ఈ సోదావల్ల రు. 111300 దొరికాయి.

మీనాకుమారి ఇంట సేవకుడుగా పనిచేసిన రమేశ్ అనునాతనిని జూన్ 21 న గ్వాలియర్‌లో అరెస్టు చేశారు. ఆతని తల్లి జూన్ 22 న నగర మేజస్ట్రేట్ వద్ద 92 వేలు నగదు డిపాజిట్ చేసింది. రమేశ్ కాక ఈ నేరంలో మరో నల్గురు కూడా అరెస్టయ్యారు.

సత్వరమే జర్మనీ ఏకీకరణ జరిగే అవకాశం లేదు

ప్రెసిడెంట్ కెన్నడీ వెల్లడి

బాన్, జూన్ 25

సత్వరమే జర్మనీ ఏకీకరణజరిగే అవకాశంలేదనీ అయితే స్వయంనిర్ణయాధికారవాంఛ ఈడేరగలదని ప్రెసిడెంట్ కెన్నడీ బాన్ పత్రికావిలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

బెర్లిన్‌కు అమెరికాఇచ్చిన హామీని పేర్కొంటూ 1961 వేసవిలో ఉన్నప్పటి దుస్థితికంటే ప్రస్తుతం బెర్లిన్‌లోని పరిస్థితి కొంచెం బాగానే ఉందని కెన్నడీఅన్నారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందముపై వచ్చేనెల మాస్కోలో ప్రారంభము కానున్న త్రైపాక్షిక చర్చలు అణ్వాయుధాల వ్యాప్తిని నిరోధించే సమస్యకు విస్తరించగలవని కెన్నడీ అన్నారు.

తాను తూర్పు బెర్లిన్‌కు వెళ్ళనని, అట్టి పర్యటన అక్కడి పరిస్థితులను మెరుగుపరచడానికి దోహదం చేయదనీ ఆయన అన్నారు.

అంతర్జాతీయ పరిస్థితిపై అడినోవర్ కెన్నడీలమధ్య జరిగిన చర్చలు పరస్పరము ఏకాభిప్రాయానికి రావడానికి దోహదంచేశాయని ఒక ప్రకటన పేర్కొన్నది.

యూరోప్ ప్రజలమధ్య నిజమైన ఐక్యతను పెంపొందించడానికిగాను పరస్పరం సన్నిహిత సహకారాన్ని కొనసాగించేందుకు ఉభయనాయకులు అంగీకరించారని ఆ ప్రకటన తెలుపుతున్నది.

నాటో రక్షణదళాలను సంయుక్తముగా నిర్వహించడానికి, సమష్టిరక్షణ ప్రణాళికను పటిష్ఠం చేసుకోవడానికి తగు ప్రయత్నంచేయాలని ప్రెసిడెంట్ కెన్నడీ ఛాన్సలర్ అడినోవర్ అంగీకరించారు.

త్వరలో చైనాకు కూడా అణ్వస్త్ర సంపద

ఏర్పడకముందే సమాధానం కుదరాలి కాబట్టి మాస్కో చర్చలు ఫలప్రదంకావచ్చునని హారిమన్

వాషింగ్టన్, జూన్ 25

ఈయేడాదిగాని లేదా వచ్చే సంవత్సరంలోగాని కమ్యూనిస్టు చైనా అణ్వస్త్ర ప్రయోగం కావించగలదని అమెరికా భావిస్తున్నట్లు అమెరికా స్టేట్ శాఖ అండర్ సెక్రెటరీ ఆవరిల్ హారిమన్ నిన్న ఒక ఇంటర్వ్యూలో ప్రకటించాడు.

అయినా చైనాకు స్వయంగా గట్టి అణ్వస్త్ర ఆయుధాగారం ఉండాలంటే ఇంకా చాలాకాలం పట్టగలదనికూడా ఆతడన్నాడు.

చైనా అణ్వస్త్రాలను తయారుచేసినా కోగలిగినంత మాత్రాన అమెరికా విధానంలో మార్పేమీరాదని కూడా ఆవరిల్ హారిమన్ అన్నాడు. అంటే చైనాకు అణ్వస్త్రాలున్నందువల్ల ఏమీ అత్యపెట్టవలసిన అవసరంలేదని తాను చెప్పదలచడం లేదని కాని అమెరికా మీద ఎట్టి ప్రత్యేక ప్రభావమూ ఉండదనే తాను చెప్పదలిచానని హారిమన్ పేర్కొన్నాడు.

ఒకప్రశ్న కాతడు జవాబిస్తూ చైనా అమెరికాలు వాటి ప్రస్తుత విధానాలు భవిష్యత్తు పోకడలనుగురించి ఒకగోష్ఠి జరిగితే మంచిదేనని తాను భావిస్తున్నానన్నాడు.

చైనాకు కొన్ని అణ్వస్త్రాలు చేకూరితే అది కొన్ని ప్రాంతాలలో బ్లాకు మెయిలింగ్ చేసుకోడానికి వీలుపడుతుందనీ, పైగా అణ్వస్త్ర విజ్ఞానం తెలిసి అణుయుద్ధం సంభవిస్తే కలిగే ఘోరవిపత్తులను అవగాహన చేసుకొంటే రష్యా యిప్పుడున్నంత నిర్లక్ష్యంగా ఉండజాలదనీ హారిమన్ భావించాడు.

మాస్కోలో వచ్చేనెలలో జరుగనున్న అగ్రరాజ్యత్రయ అణ్వస్త్ర నిషేధ చర్చలను గురించి కూడా హారిమన్ ప్రస్తావించాడు. ఆ సమావేశానికి అమెరికా ప్రతినిధిగా ఆవరిల్ హారిమన్ వెళ్తున్నాడు. ఒప్పందము కుదరవచ్చునని హారిమన్ ఆశాభావం వెల్లడించాడు. అణ్వస్త్రాల విస్తరణ నిరోధింప బడగలదనీ చైనా కూడా ఒక అణ్వస్త్ర రాజ్యంగా తయారు కావడాన్ని నిరోధించగలమనీ అందుకే ఒప్పందం సాధ్యమన్న ఆశాభావంతో ఉన్నాననీ హారిమన్ తెలిపాడు.

చైనాకు కూడా అణ్వస్త్రాలు లభించే పరిస్థితిలో అణ్వస్త్ర నిషేధ చర్చలు ఒక సమాధానానికి రావడం కల్లఅనీ అణ్వస్త్రాల్ని సాధించే శక్తి విస్తరించిన కొద్దీ ఒప్పందానికి అవకాశాలు తక్కువవుతాయనీ హారిమన్ పేర్కొన్నాడు.

— ....

దక్షిణ భారత హిందీ ప్రచారసభ

రజత జయంతి మహోత్సవాల్లో పాల్గొనుటకై

హిందీ పండితులకు అవకాశము

హైద్రాబాద్, జూన్ 25

దక్షిణ భారత హిందీ ప్రచార సభ-ఆంధ్ర, రజత జయంతి సమితి కార్యదర్శి శ్రీ శీర్ల బ్రహ్మయ్యగారిట్లు తెలియజేయుచున్నారు;

జులై 21, 22 తేదీలలో హైద్రాబాదులో దక్షిణ భారత హిందీప్రచార సభ-ఆంధ్ర రజత జయంతి మహోత్సవములు జరుగనున్న విషయం అందరకు తెలిసినదే. ఆ సందర్భంలో స్కూళ్లలో పనిచేయుచున్న హిందీ ప్రచారకులందరూ పాల్గొనుటకు వీలుగా విద్యాశాఖ డైరెక్టరుగారు అనుమతించి యున్నారని తెలుపుటకు సంతసించుచున్నాము. ప్రచారకులందరూ ఈ అవకాశమును వినియోగించుకొని ఉత్సవములలో పాల్గొని కార్యక్రమమును జయప్రదమొనర్చగోరెదము. రైల్వే కన్సెషను ఇచ్చుటకు కూడా అనుమతి లభించినది. ప్రతినిధులుగా చేరగోరువారందరూ జూలై నాలుగవ తేదీలోగా తెలుపగోరెదము.

"సహకార రత్న" 'సహకార విభూషణ' బిరుదులు

హైద్రాబాదు కేంద్ర సహకార సంస్థ స్వర్ణోత్సవ సందర్భంగా ప్రదానం

హైద్రాబాద్, జూన్ 25

హైద్రాబాద్ కేంద్ర సహకార సంఘం స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని యూనియన్ అధ్యక్షులందరికీ "సహకార రత్న" అను బిరుదులుఇవ్వబడినవి. ఈ బిరుదులు పొందిన వారిలో నవాబ్ బసాలత్‌జా బహద్దూర్, యం. నర్సింగ్‌రావు, మాధవరావు అన్వారీ, దేవీసింగ్ చౌహాన్, కొండాలక్ష్మణ్ బాపూజీ ఉన్నారు. కొలి అధ్యక్షుడుగా పనిచేసిన కీర్తిశేషులు సర్ అక్బర్ హైదరీకి "సహకార రత్న" బిరుదు ప్రదానం చేయబడింది.

సహకార యూనియన్ ఉపాధ్యక్షులకు "సహకార విభూషణ్" బిరుదు ఇవ్వబడింది. వీరిలో రాజాబహద్దూర్ ఆరావముడయ్యంగారు, బారిస్టరు అక్బరు అలీఖాన్, కె. అచ్యుతారెడ్డి, కోదాటి నారాయణరావు, జి. వెంకటస్వామి, కీర్తిశేషులు గోవిందరావు నానల్ రాజాబహద్దూరు వెంకట్రామారెడ్డి ఉన్నారు.

"సహకార భూషణ్" అను బిరుదు సహకార రంగంలో అనన్య కృషి సల్పిన ప్రముఖులకు యివ్వడానికి కూడా నిర్ణయించబడింది. ఈ బిరుదులు యూనియన్ వచ్చే సర్వసభ్య సమావేశంలో ఇవ్వబడుతాయి.

"వెనుక బడిన తరగతుల" కు మెట్రిక్యులేషన్ విద్యానంతర స్కాలర్ షిప్పులు

ఆదాయాన్ని బట్టి యివ్వాలని నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 25

వెనుక బడిన తరగతుల మెట్రిక్యులేషన్ విద్యానంతర స్కాలరు షిప్పుల పథకం క్రింద 1963-64 విద్యా సంవత్సరం నుంచీ అభ్యర్థుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని స్కాలరు షిప్పులివ్వాలని కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ నిర్ణయించింది.

ప్రస్తుతం యిట్టి స్కాలరు షిప్పులు మంజూరు చేయబడిన వారికి యీ కొత్త నిబంధన ఫలితంగా యిబ్బందులు కలుగకుండా చూడడానికి చర్యలు తీసుకుంటారు.

వెనుక బడిన తరగతుల విద్యార్థులకు వారి విద్యాయోగ్యతలను బట్టిగాక ఆర్థిక పరిస్థితి ప్రాతిపదికపైనే కొత్తగా స్కాలరు షిప్పులిస్తారు. వారి ఆర్థిక పరిస్థితిని బట్టి, వెనుక బడిన తరగతులను రెండు వర్గాలుగా విభజిస్తారు. సాలుసరి ఆదాయం రు. 1500 లకు మించని వారిని ఒక వర్గంగానూ సాలుసరి ఆదాయం రు. 1500-2000 (వైద్యం, ఇంజనీరింగు, వ్యవసాయ శాస్త్రం, పశు వైద్య శాస్త్రం- యీ మొదలైన రంగాలలో సాంకేతిక విద్యాభ్యాసం చేస్తున్న అభ్యర్థుల విషయంలో గరిష్ట ఆదాయం పరిమితి రూ. 2400/- లు) మధ్యగల వారిని మరోవర్గంగానూ విభజించారు.

సాలుసరి ఆదాయం రూ 1500లకు మించనివారికి యీస్కాలరుషిప్పులను మంజూరు చేయడంలో ప్రాధాన్యము చూపుతారు. ఈ పథకానికి కేటాయించిన సొమ్ము యీ ఆదాయ వర్గము అభ్యర్థులకు స్కాలరు షిప్పులివ్వగా యింకా మిగిలి వుంటే అప్పుడు ఆ మొత్తాన్నిబట్టి సాలుసరి ఆదాయం రూ 1500లు, రూ 2000లమధ్యవున్న అభ్యర్థులకు స్కాలరుషిప్పులిస్తారు. ఈ పథకంక్రింద కేటాయించినసొమ్ము పరిమితంగా వున్నందున ఒకేఆదాయవర్గానికి చెందిన అర్హులయిన అభ్యర్థులు అనేకమందివుంటే, అప్పుడు వారి విద్యాయోగ్యతలను బట్టి వారిలో కొందరికి యీ స్కాలరు షిప్పులిస్తారు.

ఇప్పుడు యీ పథకంక్రింద మిగిలివున్న సొమ్మును పంపిణీచేసేటప్పుడు ఇదివరకే యీ స్కాలరు షిప్పులు మంజూరు చేయబడి, విద్యాభ్యాసం ఇంకా పూర్తికాని అభ్యర్థులకు ప్రాధాన్యం చూపుతారు.

ఈ పథకంక్రింద స్కాలరు షిప్పులు పొందగోరే అభ్యర్థుల ఆదాయాన్ని తణిఖీచేసేందుకు రాష్ట్రప్రభుత్వాలూ లేదా కేంద్రపాలిత ప్రాంతాలూ అవసరమైన చర్యలు తీసుకుంటాయి.

చక్కెర పంపిణీ అవకతవకలు

సదాశివపేట, జూన్ 25

16 వేల జనాభాగలిగి 9 లు బడి గ్రామాలు చుట్టుపట్లగల స్థానిక సమితికి ప్రతినెల 50 బస్తాల చక్కెర ఇవ్వబడుచున్నది. కాని అది చాలదు. నిబంధనలకు పూర్వము స్థానికముగా ఇద్దరు హోల్ సేల్ డీలర్లు ఉండేవారు. ఇందులో ఒకరు పాత డీలరు కాని స్థానిక తహసీలుదారు ఆయన స్థానే క్రొత్తవారిని నియమించారు. ఈ నియామకం మంచికి దారితీసినట్లయితే బాగుండేది. చక్కెర పంపిణీ సక్రమముగా జరుగుటలేదు.

మొదటి నెల చక్కెరవార్డు కొన్ని లర్ల ద్వారా సక్రమ పద్ధతిలో పంపిణీ గావింపబడినది. కాని ఈ నెల ఏ విధమైన ప్రతిబంధము లేకుండ ఇష్టము వచ్చినట్లు విక్రయిస్తున్నారు. దొరికిన వారికి దొరికి దొరకని ప్రజలు బాధపడుచున్నారు. వచ్చిన కోటా రెండు రోజులు అమ్మి మూడోరోజు లేదని చెప్పుతున్నారు. ప్రభుత్వము ఏదేని ఒక సక్రమమైన పద్ధతిని అవలంబించి యావత్తు ప్రజానీకమునకు సరియగు పంపిణీ జరుగు ఏర్పాట్లు చేయగలదని స్థానిక అర్యసమాజ మంత్రి అభ్యర్థిస్తున్నారు.

ఎస్. ఎల్. దేవికి మెదక్ జిల్లా పరిషత్తు సభ్యత్వం పునరుదరణ

హైద్రాబాదు, జూన్ 25

నిర్ణీత సమయంలోనే దరఖాస్తు పెట్టుకున్నందున పార్లమెంటుసభ్యుడు శ్రీ పి. హనుమంతరావు, శాసనసభ్యురాలు శ్రీమతి ఎస్. ఎల్. దేవికి మెదకుజిల్లా పరిషత్తు సభ్యత్వం పునరుద్ధరించబడింది. శ్రీమతి కేవల్ ఆనంద్ దేవికి జిల్లా పరిషత్తు సభ్యత్వం తొలగించబడింది.

ఉపాధ్యాయులు సమధికోత్సాహంతో పనిచేయాలి

డా॥ బూర్గుల హితవు

హైద్రాబాదు, జూన్ 25

ఉత్తమ విద్యాబోధక ప్రమాణాల సమస్య అధ్యాపకులకు ఉన్నత వేతనాలిచ్చే విధయానికి సంబంధము కలిగి ఉండనీ, అయితే ఉపాధ్యాయులు సమధికోత్సాహంతో పనిచేయని పక్షములో విద్యారంగంలో బ్రహ్మాండమైన ప్రగతి సాధ్యపడదనీ పార్లమెంటు సభ్యులు డాక్టరు బూర్గుల రామకృష్ణారావు పేర్కొన్నారు.

విద్యా విషయాలలో రాజకీయ నాయకులు జోక్యం కలిగించుకోవడం పట్ల డాక్టరు రామకృష్ణరావు తీవ్రముగా విమర్శించారు.

బషీర్‌బాగ్‌లోని గవర్నమెంటు సేనింగ్ కళాశాల పార్టు హ్యాండ్ బి. ఎడ్. అభ్యర్థుల సంఘానికి ఆయన నేడు ప్రారంభోత్సవం చేశారు.

కళాశాల ప్రిన్స్‌పాల్ శ్రీమతి టి. యనదానీ ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించారు.

ఈ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ పాన్నిన్ తమ నివేదిక సమర్పించారు. శ్రీ ధర్మారెడ్డి కృతజ్ఞతాభివందనాలతో ఉత్సవం ముగిసింది.

హరిజన్ సంక్షేమ మండలి

న్యూఢిల్లీ, జూన్ 25

హరిజన్ సంక్షేమానికి సంబంధించిన కేంద్ర సలహా మండలి పునరేర్పాటు చేయబడింది. దానికి 30 మంది సభ్యులను నామినేట్ చేశారు. వారిలో ఆంధ్రప్రదేశ్ తాలూకు పార్లమెంటు సభ్యులు శ్రీ సి. దాస్, శ్రీ కోటి పున్నయ్య ప్రభృతులు వున్నారు.

ఈ సభ్యుల పదవీ కాలం రెండు సంవత్సరాలు. షెడ్యూల్డు కులాల వారి సంక్షేమానికి సంబంధించిన విషయాలపై వీరు భారత ప్రభుత్వానికి సలహా యిస్తారు.

ఐ.ఎ.యస్; ఐ.పి.యస్ ఉద్యోగుల సంఖ్య

రాష్ట్రాలకు కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ లేఖ

న్యూఢిల్లీ, జూన్ 25

ఇండియన్ అడ్మినిస్ట్రేటివు సర్వీసు, ఇండియన్ పోలీసు సర్వీసుల సిబ్బందీ సంఖ్య విషయంలో మూడేళ్ళకొకసారి జరిగే సమీక్ష యీ యేడాది జరుగుతుంది.

ఆ శాఖల సిబ్బందీ సంఖ్య యిప్పుడున్న ఉద్యోగుల సంఖ్య, ఖాళీలను భర్తీ చేయడానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన తాజా సమాచారం అందచేయవలసిందిగా కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ రాష్ట్రాలను కోరింది.

1960లో జరిగిన సమీక్షలో నేరుగా ఈశాఖలోకి తీసుకునేవారి విషయంలో కొరతవున్నదిగాని ప్రమోషనుద్వారా భర్తీ చేసే ఖాళీలవిషయములో కొరత లేదని తేలింది.

ప్రస్తుతము అనుమతించే ఉద్యోగుల సంఖ్య ఇండియన్ అడ్మినిస్ట్రేటివు సర్వీసుకు 2251 కాగా ఇండియన్ పోలీసు సర్వీసుకు 1258. 1950లో వాటి సంఖ్యలు వరుసగా 1206, 590

ఇండియన్ అడ్మినిస్ట్రేటివు సర్వీసు 1946 అక్టోబరులో ఐ.సి.యస్ ఇండియను సివిలు సర్వీసుకు ప్రత్యామ్నాయ అఖిల భారత సర్వీసుగా ఏర్పాటుచేయబడి ది. దేశవిభజన తరువాత ఆ శాఖలోని ఉద్యోగుల సంఖ్య 1084నుంచి 4513 తగ్గిపోయింది.

అప్పుడు ఆ శాఖకు వివిధరకాలుగా రిక్రూట్‌మెంటు జరిగింది. సాయుధదళాలలో పనిచేసిన వారినుంచి తీసుకున్నారు. ప్రతిసంవత్సరపు పోటీపరీక్ష ద్వారా అభ్యర్థులను తీసుకున్నారు. అత్యవసర రిక్రూట్‌మెంటుకూడా జరిగింది. పార్టు బి రాష్ట్రాలకు పథకము విస్తరింపచేశారు. బహిరంగ పోటీ ద్వారానూ, రాష్ట్రశాఖలలోని ఉద్యోగుల నుంచి తీసుకున్నారు. రాష్ట్ర సివిలు సర్వీసునుంచి నాన్ స్టేట్ సివిలు సర్వీసులనుంచి ప్రమోషనుల ద్వారా కొందరిని తీసుకున్నారు.

తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలములో అంగబలంఅవసరాలను మదింపు చేసిన తర్వాత ఐ.ఎ.యస్. రిక్రూటుమెంటుకు దళవారీ కార్యక్రమము నిర్ణయించబడి యిప్పుడు సాలీనా బహిరంగ పోటీద్వారా 90 నుంచి 100మ ది వరకూ రిక్రూటు చేయబడుతున్నారు.

ఇండియను పోలీసు సర్వీసు చరిత్ర కూడా ఇండియను అడ్మినిస్ట్రేటివు సర్వీసు చరిత్రను పోలివున్నది. ఈ సర్వీసు విషయంలో ఏటా రిక్రూటు చేసుకునేవారిసంఖ్య తృతీయప్రణాళిక అవసరాలదృష్ట్యా 75కు పెంచబడింది.

పారిశ్రామిక వివాదాలు

హైద్రాబాదు, జూన్ 25

హైద్రాబాదులోని ఆల్విన్ మెటల్ వర్క్స్ లిమిటెడ్ పనివారలకూ, యాజమాన్య వర్గానికీ మధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కారము కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము హైద్రాబాదులోని లేబర్ కోర్టుకు నివేదించింది.

హైద్రాబాదులోని కోహినూర్ గాజు ఫ్యాక్టరీ పనివారలకు యాజమాన్య వర్గానికి మధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కారార్థము హైద్రాబాదులోని పారిశ్రామిక వివాదాల న్యాయస్థానానికి నివేదించారు.

హైద్రాబాదులోని సినిమా టాకీసు యజమానులకూ, పనివారలకూనుధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కార నిమిత్తము హైద్రాబాదులోని పారిశ్రామిక వివాదాల న్యాయసానానికి నివేదించారు.

ఆంధ్ర ప్రతినిధి సభ కార్యవర్గం

మంత్రి పి. వి. కి, హయగ్రీవాచారికి సభ్యత్వం

హైద్రాబాద్, జూన్ 25

హిందీ ప్రచార సభవారి ఆంధ్రప్రతినిధి సభ యూనిట్ కార్యవర్గానికి ఎన్నికైన 11 మంది సభ్యులలో సమాచారశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవాచారికూడా ఉన్నారు. ఎన్నికైన ఇతర సభ్యులు; శ్రీయుతులు: జి. సుందర్‌రెడ్డి, ఎల్. నారాయణరావు, కృష్ణదత్తు, పి. సాంబమూర్తి, ఎ. ఎస్. ఆర్. శాస్త్రి, తుక్కూరాం బిర్కడ్, ఎదర్ లక్ష్మి నారాయణ, సుబ్రహ్మణ్యాచారులు, వెంకటరావు.

ఆంధ్ర ప్రతినిధి సభ స్థాయి సంఘానికి ఈ క్రింది సభ్యులు నామినేట్ చేయబడ్డారు. శ్రీయుతులు: పి. వి. నరసింహారావు, హయగ్రీవాచారి, గోవిందదాస్ మెహతా. డాక్టర్ రామనిరంజన్ పాండే, డాక్టరు సిసోదియా.

న్యూఢిల్లీ, జూన్ 25

దవోమ రిసర్టులో జరుగబోయే సభలో దౌత్య సంబంధాలు పలు కొల్పుకోవాలని భారత ప్రభుత్వము నిర్ణయించింది. నైరోబియాలో భారత హైకమీషనరుగా పనిచేస్తున్న శ్రీ పరమేశ్వర్ నారాయణ్ హాక్సారును దవోమాలో భారత రాయబారిగా కూడా భారత ప్రభుత్వం నియమించింది. ఆయన ఈ రెండు పదవులనూ ఏకకాలంలో నిర్వహిస్తారు. ఆయన మకాం లూసాస్‌లో వుంటుంది.

అత్యవసర పరిస్థితిలో సైనిక సర్వీసుల

పౌరశాఖల ప్రభుత్వ ఉద్యోగులకు లభించే సౌకర్యాలు

న్యూఢిల్లీ, జూన్ 25

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో సైనిక సర్వీసులో చేరే పౌరశాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు పౌరశాఖలో ఉన్నప్పుడు పుచ్చుకొనేజీతం, ఇతర భత్యాలు స్థానిక కాంపన్సేటరీ అలవెన్సులు మినహాగా ఇతరమైనవి గానీ సైనిక సర్వీసులో ఇచ్చే జీతం, ఇతర భత్యాలుగానీ ఈ రెండింటిలో ఏది ఎక్కువ అయితే దాని ప్రకారం జీత భత్యాలు పుచ్చుకోవచ్చుననిరక్షణ మంత్రిత్వశాఖ ఈవేళ ఒక పత్రికా ప్రకటనలో వెల్లడి చేసింది. ఆ ప్రకటనలో ఇంకా ఇలా ఉన్నది.

స్థానిక కాంపెన్సేటరీ అలవెన్సు లన్నీవారు నివాసమితులైన ప్రాంతములో వర్తించే సైనిక జీత భత్యాల నిబంధనావళికి అనుగుణముగా క్రమబద్ధము చేయబడతాయి. సైనిక సర్వీసుకు ప్రత్యేకముగా ఉండే ప్రమాద రక్షణ జీతం ఎత్తయిన ప్రాంతాలలో ఉన్నప్పుడు ఇచ్చే అలవెన్సులు యుద్ధరంగములో ఉన్నప్పుడు కల్పించే ఇతర ప్రయోజనాలు కన్సెషన్‌లు కూడా వీరికి ఇస్తారు.

అత్యవసర పరిస్థితిలో సైన్యములో చేరడానికి అనుమతి చబడిన శాశ్వత ప్రభుత్వ ఉద్యోగులు సైనిక సర్వీసు నుంచి విడుదలై వచ్చిన తర్వాత తిరిగి తమపాత ఉద్యోగాలలో చేరడానికి వీలుగా వారు ఆయాపదవులపై తీసుకోవచ్చును.

ఆయాప్రభుత్వ ఉద్యోగులు సైనిక సర్వీసులో చేరిన తర్వాతకూడా ప్రావిడెంటు ఫండుకు విరాళము చెల్లించే సభ్యులుగా ఉంటారు.

ఉపరాష్ట్రపతి పర్యటన

జులై 2న కోయంబత్తూరు-బెంగుళూరులకు ప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 25

భారత ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుసేన్ కోయంబత్తూరు, బెంగుళూరులలో అయిదు రోజులపాటు పర్యటించే నిమిత్తం న్యూఢిల్లీ నుంచి జులై 2వ తేదీన బయలుదేరి వెళుతారు.

జులై 2వ తేదీన ఆయన శ్రీ అవినాశ లింగం హోమ్ సైన్సు కళాశాల నూతన భవనానికి ప్రవేశమహోత్సవం జరుపుతారు. అటు తరువాత ఆయన పార్లమెంటు సభ్యుడు శ్రీ అవినాశ లింగం షష్టిపూర్తి ఉత్సవాలకు హాజరవుతారు.

ఉపరాష్ట్రపతి బుధవారం నాడు కోయంబత్తూరులో రామకృష్ణ విద్యాలయంలో జరిగే స్వామి వివేకానంద శత జయంత్యుత్సవ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

CHIT TENDER NOTICE

Separate sealed tenders are invited from the registered Contraclors of toe public works department for the work mentioned below :-

S. No.	Nome of work	Approsimate amount of work to be done	Farm of Contract	Earnest money	Period of Completion	Cast of documents
1.	2,	3	4.	5.	6.	7.
		Rs		Rs		Rs
1.	Construction of Godown at Asifnagar	19400-00	K2. 500-00		6 Months	5-00

1. Tenders will be received upto 3 P M. on 15 July 1963 in the office of the Hyderabad west Cooperative marketing society Kachiguda near Tulja Bhawan.
2. Tenders will be opened by the under signed by the same day at 4 P. M. in the office of the Hyderabad west Cooperative Marketing society Kachiguda near Tulja Bhawan.
3. Tender forms with schedules and specifications will be sold on all working days during office hours from 10-30 A. M. to 5 P. M. on Payment of the Cost indicated.
4. The works are to be Completed witoin the period indicated only those Contractors who have Produced their Income tase clearance Certificas ore eligible to tender for the work.
5. The work should be Carried out as per M. D. S. S. and other special specifications prescribed.

(Sd.) MALLIKHARJUN.
President
The Hyd West Co-operative Marketing Sociaty Ltd
Hyderabad- Dist. [A. P.]
Regd. No. 8845.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం

తేదీ: 25/6/68

వాయిదా వేయబడిన హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం 26 జూన్ 1968 బుధవారం పగలు మూడుగంటలకు దారుషఫాలోని మున్సిపల్ కార్పొరేషన్ హాలులో జరుగుతుంది.

ఎజెండా నెం. 32 తేదీ 22-5-1968 నాటి ఐటములు 27 నుండి 57, ఎజెండా నెం. 33 తేదీ 27-5-68 నాటి ఐటములు 58 నుండి 62 వరకు.

కార్యదర్శి.

కాకతీయ మెడికల్ కాలేజి, వరంగల్

ప్రకటన

వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ ఇంటిగ్రేటెడ్ ఎమ్. బి. బి. ఎస్. కోర్సులో మొదటి; రెండవ సంవత్సరములకు ప్రవేశమునకు దరఖాస్తులు పెట్టియున్న అభ్యర్థులు 1-7-1968 సోమవారం ఉ॥ 11-0 గం॥ వరంగల్ మెడికల్ కాలేజీ సెలక్షన్ కమిటీముందు ఇంటర్‌వ్యూకు హాజరు కావలెను. దీనినే వ్యక్తిగత ఆహ్వానంగా భావించుకోగలరు.

(సం) టి. లక్ష్మీనారాయణ
ప్రిన్సిపాల్ & ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి,
25-6-1968.

నేటి రాత్రి నేటి రాత్రి

తా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, కాంతారావు, రాజసులోచన, రేలంగి, గిరిజ. మిక్కిలినేని, కన్నాంబ, పెరుమాళ్లు.

దర్శకత్వం: కె. బి. నాగభూషణం
సంగీతం: ఘంటసాల.

కమల్ హైద్రాబాద్. అలంకార్ సికింద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం.

—ఈ స్టిండియా విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

శ్రీ త్యాగమును నిరూపించుగాథా చిత్రం.

చిత్రకథా సమర్పించు:

కానిస్టేబుల్ కూతురు (తెలుగు)



తా॥ కృష్ణకుమారి, జగ్గయ్య, కాంతారావు, బాలసరస్వతి, గుమ్మడి, రమణారెడ్డి.

దర్శకత్వం: తా పి చాణక్య.

దీపక్- హైద్రాబాద్ రాజేశ్వర్- సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-0, 9-30 గం.

మరియు రామా— వరంగల్ చిత్రలోక్ విడుదల.

Edited Printed nd published by N. Nirothna Reddy M. A., for the Golkonda publication Ltd. at Golkonda Printingpress Hyderadad